# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 3 | ఫిబ్రవరి, 2024 | పుటలు 22


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 3 | బహిరంగ వేదిక |
| 4-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం, ముఖాముఖీ |
| 8-11 | ఆలంబన క్షేత్రం |
| 12-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ఇతర రాష్ట్రాలు |
| 17-18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20 | ప్రతిభాస్థలి |
| 21 | ఆరోగ్యమస్తు |
| 21 | మన సంపదలు |
| 22 | ఐక్యవేదిక కాలమ్ |
| 22 | మీ మాట! |


## శిష్టకరణ జన్మలో పుట్టినందుకు...

పుట్టుకలో అత్యంత ఉత్తమమైనది మానవుని పుట్టుక... అయితే దానిలో సగర్వంగా చెప్పుకుందాం.. శిష్టకరణాలుగా పుట్టామని... నిజంగా ఎన్నో జన్మల పుణ్యఫలం మనది...

మనలను మేధావులుగాను ఉత్తములుగాను మానవ జన్మకు సార్ధకతను చూపించే మేధావులుగాను చెప్తారు... అంతటి ఉత్తమమైన శిష్టకరణ జన్మలో పుట్టినందుకు నిజంగా మనమందరం అదృష్టవంతులం... కాకపోతే మనదేశంలో ఇతర దేశాల మతస్తుల దాడులు వల్ల అయితేనేమి, ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల అయితేనేమి, మతమార్పిడి రాజకీయాల వల్ల అయితేనేమి... శిష్టకరణాలు అంటే సమాజంలో చాలా చులకన భావం ఏర్పడింది... దానికి తోడు మనలో ఉండే సహనం ఓపిక మన పాలిటనే శాపాలయ్యి, ఎవరి పాపాన వాడే పోతాడు అనుకునే మనలను ఇతరుల ముందు చేతకాని వాడిలాగా నిలబెడుతున్నాయి... మన తెలివి మన మేధస్సు మనలకు కనీసం అన్నం కూడా పెట్టలేకపోతున్నాయి... ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగాలు... వాటిల్లో, ఇతర రాజకీయ అధికార పదవులలో మనకు దిక్కు లేక ఏదో బ్రతికితే చాలు అన్నట్టు ఒక మూలన పడి ఏడ్చే స్థితికి వచ్చాం.. కాకపోతే ఇప్పుడు మా, మీ, మన తరం వాళ్లు... మనం ఇంత మేధావులం అయి ఉండి ఎందుకు చేతకాకుండా పడి ఉండాలని ఆలోచించే స్థితికి వచ్చాం... మనలో ఏం తక్కువైందని... ఈ రాజకీయ పార్టీలు, ఈ ఓటు బ్యాంకు రాజకీయాలు ఈ సమాజంలో మనలను వెనుకకు నెట్టివేస్తున్నాయి? అని ప్రశ్నించే స్థాయికి వచ్చాము..

మమ్ములను ఎవరో ఉద్ధరించాల్సిన పనిలేదు. మా తెలివితేటలు ఉపయోగించి మనమే ముందుండి, మా సమాజాన్ని, మమ్ముల్ని మేమే ముందుకు నడిపిస్తాం... మాలో అందరం కలిసి ఐక్యమత్యం సాధించి మన శిష్ట కరణాలను సమాజంలోనే కాదు, ప్రపంచంలోనే అగ్రగామి పదములో నడిపిస్తామని ఆలోచన మన అందరిలోనూ రావాలి. ఇప్పుడిప్పుడే వస్తుంది కూడా మనకు మనం, మన వాళ్లకు మనం సహాయం చేసుకోవాలి... అనే ఖచ్చితమైన ఆలోచన మాత్రం మన వాళ్ళందరికీ ఉంది. మా జీవితాలను మేమే ఉద్ధరించుకుంటామనే తెగువ ధైర్యం రావాలి... ఉంది కూడా... అప్పుడే మన సమాజం బాగుపడుతుంది. కనుక చాలా జాగ్రత్తగా నడిపించాలి. అప్పుడే ఈ సమాజంలో మనం తల ఎత్తుకొని తిరగ గలుగుతాం. ఆ ధైర్యం ఆ స్ఫూర్తి మీలో ఉంది. మీరు మన సమాజాన్ని ముందుకు నడిపిస్తారని, ఒక గ్రూపుగా మనం జత కలిసాం... ఇంకా బలవంతం కావచ్చు అనే ఆశతో... ఇప్పుడు నడుస్తున్న ఈ వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మన ఆశయ సిద్ధికి మీరందరూ నిరంతరం పాటుపడుతూ విజయం సాధిస్తారని... విజయం ఇవ్వాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... మీ అందరికీ... మరోసారి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మీ ఇంటిల్లిపాది... సుఖ సంతోషాలతో... ఆనందాలు వెల్లి విరియాలని కోరుకుంటూ...

మీ శ్రేయోభిలాషి...

*- బలివాడ హరిబాబు*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింపబడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏపైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర దిన ఉత్సవాలలో శిష్టకరణాలు




1. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు శ్రీ బలివాడ దయానిధి గారు, డి.ఆర్.ఓ (డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్) అనకాపల్లి జిల్లా.



2. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, సెక్రటరీ, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ, శ్రీకాకుళంజిల్లా.



3. జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో జిల్లా కలెక్టరు చేతులమీదుగా, సాంస్కృతిక విభాగంలో న్యూ సెంట్రల్ స్కూలు విద్యార్థులు ప్రథమస్థానాన్ని సాధించినందుకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు శ్రీ పోలుమహంతి శ్రీకాంత్, డైరెక్టర్, న్యూ సెంట్రల్ స్కూల్, శ్రీకాకుళం, శ్రీకాకుళంజిల్లా మరియు నృత్యదర్శకులు శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్, శ్రీకాకుళం.



4. ఏలూరు జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు శ్రీ రఘుపాత్రుని తిరుపతిరావు, మండల్ పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసరు (యం పి డి ఓ ), ద్వారకాతిరుమల, ఏలూరుజిల్లా.



5. విజయనగరం జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో జిల్లా కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు శ్రీ కె. రవిశంకర్ ప్రసాద్, మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ (యమ్.వి.ఐ) , రవాణాశాఖ, విజయనగరం జిల్లా.




6.పార్వతీపురం మన్యం జిల్లా ఐ.టి.డి.ఏ లో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలలో ప్రాజెక్టు ఆఫీసరు, ఐ.టి.డి.ఏ శ్రీ విష్ణుచరణ్ ఐ.ఏ.యస్ చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు శ్రీ ఉరిటి మహేంద్రకుమార్ గారు, ప్రభుత్వ ఉద్యోగి, పార్వతీపురం మన్యం జిల్లా.



7. శ్రీ ప్రసన్న కుమార్ 75వ గణతంత్ర దినోత్సవం 2024 సందర్భంగా గౌరవనీయ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు గౌరవనీయమైన పోలీస్ కమిషనర్, విశాఖపట్నం నుండి మెరిటోరియస్ అవార్డును అందుకున్నారు. ఆయనను అభినందిద్దాం.




8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఎన్నికలు శ్రీకాకుళం పట్టణంలోని శ్రీ శాంత కళ్యాణ అనురాగ నిలయంలో జరిగినవి. ఈ ఎన్నికలలో జిల్లా సంఘ అధ్యక్షులుగా శ్రీకాకుళం వాస్తవ్యులయిన శ్రీ కల్లేపల్లి సోమ సుందర రావు గారు, ఈ సంఘానికి గౌరవ అధ్యక్షులుగా శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి అభినందనలు.



9. శ్రీకాకుళం APEPDCL సర్కిల్ కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలు లో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్స్) చేతులమీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు మన శిష్టకరణ APEPDCL ఉద్యోగి శ్రీ కొండవలస సూర్యచైతన్య.



10. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండలంలోని ముద్దాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 26-1 -2024 నాడు ఘనంగా రిపబ్లిక్ వేడుకలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మన శిష్టకరణం ప్రముఖులు, హెడ్ మాస్టరు అయిన శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు.



11. శ్రీ బలివాడ తిరుమలరావు ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల. 26-1-2024న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒడిశాలోని గజపతి జిల్లాలోని గరబంధ గ్రామం పాఠశాలలో...



12. శ్రీ ఎస్.యు.ఎన్ మూర్తి (సన్ మూర్తి) 26-1-2024న మానవ హక్కుల మండలి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసేందుకు హాజరయ్యారు.

13. విశాఖపట్నంలో రోటరీ బ్లడ్ డొనేషన్ వారి ఆధ్వర్యంలో, గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. కప్పిలి సురేష్ బాబు గారి వైద్య పర్యవేక్షణలో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఇంత చక్కని గొప్ప సేవా కార్యక్రమం నిర్వహించినందుకు సురేష్ గారికి అభినంది స్తూ, రోటరీ సంస్థ వారు ప్రశంసా పత్రాన్ని అందించారు

14. గణతంత్ర దినోత్సవం సందర్భంగా, విశాఖపట్నం ఆర్కే బీచ్ లో రెండు రోజులు నిర్వహించిన కార్యక్రమాలలో ఆంధ్ర వనిత సంప్రదాయ చీరకట్టులో మహిళలకు

*(తర్వాతి పేజీలో చూడండి...)*

# సమాజ వార్తవాహిని

## గణతంత్ర దిన ఉత్సవాలలో శిష్టకరణాలు

*(మునుపటి పేజీ నుండి ...)*

నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకుని గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావు మరియు శ్రీమతి మైథిలి దంపతుల చేతులమీదుగా ఆ బహుమతిని అందుకున్న మన శిష్టకరణ సీనియర్ రాజకీయ నాయకురాలు, రాష్ట్ర ఓబిసి మోర్చా స్పెషల్ ఇన్వైటీ సభ్యురాలయిన శ్రీమతి కూరాడ పావని.



15. 26-1-2024 నాడు పోర్టు స్టేడియంలో జరిగిన ఒక కార్యక్రమంలో, విశాఖపట్నం జి.వి.యమ్.సి వారు ఇటీవల నిర్వహించిన మెగా ఆర్ట్ కంటెస్టు పోటీలలో పాల్గొని చతుర్ధ బహుమతి రూ. 5000/- నగదును, ప్రశంసాపత్రాన్ని, మెమెంటోను నిర్వాహకులనుండి అందుకున్న మన శిష్టకరణం యంగ్ ఆర్టిస్ట్ చి. నౌపడ జాహ్నవి (విశాఖపట్నం) .



16. శిష్టకరణ ప్రభుత్వోద్యోగులయిన శ్రీమతి సంధ్య, శ్రీ సురేష్, శ్రీ సుబ్రమణ్యం యం.పి.డి.ఓ. దత్తి రజేరు, శ్రీ కొట్టిశ కిశోర్, హెల్త్ డిపార్టుమెంటు – వీరు కూడా విజయనగరం జిల్లా కలెక్టరుగారి చేతులమీదుగా ప్రశంసాపత్రాలందుకున్నారు. వీరికి అభినందనలు. (వీరి ఫోటోలు లభ్యంకాలేదు.)

*సేకరణ -సదాశివుని లక్ష్మణ్ రావు*

*సంగ్రహణం - జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# బహిరంగ వేదిక

## ఆన్ లైన్ లో ఎంప్లాయ్ మెంటు ఎక్స్ ఛేంజి రిజిస్ట్రేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎంప్లాయ్ మెంటు ఎక్స్ ఛేంజిలో మీ అర్హతలు, వివరాలు అన్నీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారా? లేకపోతే ఇపుడే వెంటనే ఆన్ లైన్ లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోండి. ముందుగా ఆ వెబ్ సైట్ లో మీ మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడి వివరాలిచ్చి యూజర్ ఐడి, పాస్ వర్డు క్రియేట్ చేసుకోండి. తరవాత లాగిన్ అయి మీ విద్యార్హతల ఒరిజినల్స్, కేస్టు సర్టిఫికేటు ఫోటో అన్నీ కలర్ లో స్కాన్ చేసి వాటిని అప్ లోడ్ చేయండి. అపుడు మీకు రిజిస్ట్రేషన్ నెంబరు వస్తుంది. దానితో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తుచేయవచ్చును.

ఆల్రెడీ మీకు ఎమ్ప్లాయిమెంటు ఎక్స్ ఛేంజిలో రిజిస్ట్రేషన్ అయి ఉంటే రెన్యూవల్ ఆన్ లైన్ చేసుకోవచ్చును. కొత్తగా మీరు సంపాదించిన విద్యార్హతలు కూడా యాడ్ చేసుకోవచ్చును ఆన్ లైన్ లోనే.

ఈ క్రింది లింకును క్లిక్ చేసి నమోదుచేసుకోండి:

https://employment.ap.gov.in/LoginPage.aspx

*- సదాశివుని లక్ష్మణరావు*




## కరణాలు

| | |
|---|---|
| వ్రాయసగాండ్రనుచు | నిల్చి |
| వార్తలకెక్కి | ఊరూర చదువుతో |
| కాళింగ దేశాన | వెలుగులే పంచి |
| కరణాల వాసం | కలము శక్తినిపెంచి |
| కయ్యాల జోలికి | కాగితములందు |
| పోరులేవారు | స్థిరచరాస్థుల స్థితుల్ |
| కలమందు బలమునే | తిరముగా వ్రాసి |
| గలవారునమ్మి | గ్రామసీమలు రామ |
| శిష్టికరణాలెల్ల | రాజ్యమే జేసి |
| చిరయసము నొంది | చిత్రగుప్తుని వంశ |
| నలుబది దేశాలలో | వారసులగుచు |
| ఘనులు వారు | నిల్చిరి మనవాళ్ళు |
| భూమి పుట్టలుగల్గి | నీమాలు గల్గి |
| భూషనాల్ గల్గియు | కరణాలు నలుదెసల |
| భూమిలెక్కలు వ్రాయ | కార్యకర్తలు గారె! |
| గల సమర్థత గల్గి | కలము పూజలుజరుపు |
| వాడవాడల పాఠశాలలే | కలవారువారు! |


రచన

డా. పక్కి రవిశేఖర సత్యనారాయణ మూర్తి

హైదరాబాద్

# కీర్తి కిరీటాలు

## శ్రీమతి సుజాత గారి రెండు పుస్తకాలు ప్రచురణ




శ్రీమతి సుజాతా పట్నాయక్ దివంగత బలివాడ కాంతారావు పట్నాయక్ కుమార్తె మరియు ఒడిశాలోని ఛత్రపూర్‌కు చెందిన శ్రీ కె. సి పట్నాయక్ (కరకవలస రామచంద్ర పట్నాయక్) భార్య. ఆమెవి రెండు కొత్త పుస్తకాల ప్రచురణ జరిగింది.

“లైఫ్ ఈజ్... ది పర్స్యూట్ ఆఫ్ హ్యాపీనెస్”ను మే 2023లో భారత ప్రభుత్వం, IB మినిస్ట్రీస్ పబ్లికేషన్స్ డివిజన్, ఢిల్లీ ప్రచురించగా, అలైడ్ పబ్లిషర్స్, న్యూ ఢిల్లీ వారు “ఫన్ విత్ ఇంగ్లీష్” అనే మరో పుస్తకాన్ని ప్రచురించారు. (ఇది అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మొదలైన వాటిలో దొరుకుతుంది.)


## శ్రీమతి నాగమణి కి స్టేట్ మెరిట్ అవార్డు

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 24న విజయవాడ తుమ్మలపల్లి నిర్మించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లాలో వినియోగదారులకు అందించిన ఉత్తమ సేవలకు గాను, స్టేట్మెంట్ అవార్డు అందుకున్నారు జిల్లా డి సి ఐ సి ఇన్చార్జి శ్రీమతి పట్నాయకుని నాగమణి. రాష్ట్ర పౌర శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి నాగేశ్వరావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.




## తెలుగు మహాసభ లో “లాల్" కార్టూన్లు

5-1-2024 నుండి 7-1-2024 వరకు రాజమహేంద్రవరంలో జరుగుతున్న 2వ తెలుగు మహాసభలలో 75 మంది తెలుగు కార్టూనిస్టులు వేసిన 150 కార్టూన్లు ప్రదర్శనలో ఉంచారు.. ఈ ప్రదర్శన యువ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో మన శిష్టకరణ కార్టూనిస్టులు శ్రీ లాల్ గారు ( సదాశివుని లక్ష్మణ్ రావు), శ్రీ ఓంకార్ గారు మరియు శ్రీ నరేష్ పట్నాయక్ గార్ల కార్టూన్లు కూడా ప్రదర్శించబడ్డాయి. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## జాతీయ యువజన దినోత్సవ వేడుకల లో శ్రీ ప్రసాద్ కు సన్మానం



జాతీయ యువజన దినోత్సవ వేడుకలను చేయూత ఫౌండేషన్ సొసైటీ వారు, ఈ సంస్థ అధ్యక్షులు అయిన ముడిదాపు రాము ఆధ్వర్యంలో, విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వివిధ ఎన్జీవోస్ అధ్యక్షులను సన్మానిస్తూ, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులైన శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ను హాజరైన ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్. డి.వి.జి శంకర్రావు గారు, చిన్న శ్రీను సోల్జర్స్ ఫౌండర్ శిరీసహస్ర గారు, జడ్పీ సీఈఓ గారు, ప్రముఖ లాయర్ & సంఘ సేవకులు ఎస్. ఎస్. ఎస్. ఎస్. రాజు గారు మరియు, విద్యావేత్త మరియు సంఘ సేవకులు డాక్టర్ ఏ. ఎస్ ప్రకాశరావు గారు, అభిమాని ఫౌండేషన్ అధినేత రాజగోపాల్ గారు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ పి.ఎస్.టి పట్నాయక్ గారికి డా. కొణతాల పురస్కార్ అవార్డు

14-1-2024 ఆదివారంనాడు అనకాపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ కొణతాల రామలింగ స్వామి పురస్కార్ అవార్డు ప్రదానం, పద్మ విభూషణ రాజ్యసభ పూర్వపు సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారి చే దివ్యాంగుల సేవలో దీక్షతో పనిచేయుచున్న దివ్యాంగుడు జాతీయ అవార్డు గ్రహీత మన శిష్టకరణ ఉపాధ్యాయుడు అయిన శ్రీ పి.ఎస్.టి పట్నాయక్ గారిని సత్కరించి మెమెంటో, అవార్డును ఆహూతుల సమక్షంలో ప్రదానం చేశారు. శ్రీ పి.యస్.టి పట్నాయక్ గారు వికలాంగుల అనాధాశ్రమం అచ్యుతాపురంలో నడుపుతున్నారు.





## ఈనాడులో డా. గోవిందరావు కథనం

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్ మాస్టరుగా పనిచేస్తున్న మన శిష్టకరణం సాహితీవేత్త, గాయకులు, గేయరచయిత, కవులు అయిన డా. డబ్బీరు గోవిందరావు మాస్టరు గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు కంకణం కట్టుకుని ఎన్నో గ్రంథాలు సేకరించి గ్రంథాలయాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు చక్కని గ్రంథాలను అందుబాటులో ఉంచగలిగారు. వీరి ఈ సేవా కార్యక్రమం గురించి ప్రముఖ దినపత్రిక ఈనాడు లో 23-1-2024 నాడు ప్రముఖంగా కథనం ప్రచురించడం జరిగింది. వీరికి అభినందనలు.


ఈ ఉపాధ్యాయుడు.. ఆదర్శప్రాయుడు..!

## ఆకాశవాణి లో శ్రీ ప్రభాకర్

16-1-2024 ఉదయం 6-30 గం.కు ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుండి చింతన కార్యక్రమంలో, మన దేశం గొప్పతనాన్ని తెలియజేస్తూ, మన శిష్టకరణ కవి, సాహితీవేత్త శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారి చక్కని ప్రసంగం ప్రసారమైంది. శ్రీ ప్రభాకర్ గారికి అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## శ్రీ బాసూరి శ్రీనివాస్ కు యోగాసన మెమొంటో




యోగాసనా పోటీలలో 88 నిముషాల్లో 216 సూర్యనమస్కారాలు చేసి యోగాసన బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ మెమొంటో అందుకున్న శ్రీ బాసూరి శ్రీనివాస్, విశాఖపట్నం.

## శ్రీ ప్రకాశరావుగారిపై పుస్తక ప్రచురణ




APTF
PARVATHIPURAM MANYAM
PSP SOUVENIR LAUNCHING & VIDYA SADASSU
(SUPPORTED BY JATTU)
INVITATION
ON 21ST JAN, 2024, SUNDAY AT 10 AM
JATTU NEW BUILDING TEJO-PSP BLOCK THOTAPALLI
SESSION I: INAUGURATION OF TEJO-PSP BLOCK & SOUVENIR
PRESIDED BY : DR. D. PARINAIDU, JATTU
CHIEF GUEST & INAUGURATION BY
PROF. T. V. KATTIMANI, VICE CHANCELLOR
CENTRAL TRIBAL UNIVERSITY OF A.P
SPECIAL GUEST: SRI. P.S. PRAKASA RAO
GUESTS OF HONOUR
MR. M. MAHESH, PRESIDENT, APTF, PPM MANYAM
MR. SK. BUKHARIBABU, PRESIDENT, APTF, VZM
MR. P. SRINIVAS, GEN. SECY, APTF, VZM
MR. R. VASUDEVA RAO, SR. LEADER APTF
MR. B. JOGINAIDU, SR. LEADER, APTF
SESSION 2: EDUCATIONAL SEMINAR
TEACHERS & SOCIAL RESPONSIBILITY
MR. K. BHANUMURTHY STATE G.S, APTF
NATURAL FARMING SYLLABUS IN REGULAR SCHOOLS
PROF. M. PRASADA RAO FORMER RECTOR, AU
LUNCH FOLLOWS
ORGANISER : MR. N. BALAKRISHNA RAO

ఉపాధ్యాయ ఉద్యమ నేతగా విజయనగరం జిల్లా APTF జిల్లా నాయకునిగా, రాష్ట్ర కౌన్సిలరుగా వివిధ హోదాలలో, పనిచేస్తూ దశాబ్దాల కాలం పోరాట బావుటానెత్తి ఉపాధ్యాయుల సమస్యల కోసం పనిచేసినవారు, విద్యారంగంలో విశేష కృషి సల్పి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై అహర్నిశలు పరిశ్రమించినవారు, సూర్యతేజ పాఠశాలను స్థాపించి అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను మధ్యతరగతి మరియు దిగువ తరగతి కుటుంబాల వారికి అందుబాటులోకి తీసుకొచ్చిన వారు, శిష్టకరణ సంఘానికి దిశానిర్దేశం చేస్తూ ఆర్థిక, హార్దిక సహకారాన్ని అందిస్తూ మనందరి ప్రేమాభిమానాలు పొందిన మన శిష్టకరణ నాయకులు, పార్వతీపురం మన్యం జిల్లా బెలగాం వాస్తవ్యులు శ్రీ పాలతేరు సూర్యప్రకాశరావు గారిపై ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (APTF) మరియు జట్టు, స్వచ్ఛంద సేవాసంస్థ, తోటపల్లి వారి సహకారంతో పుస్తకాన్ని ప్రచురణ చేయడం మనందరికి గర్వకారణం.

ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం తే. 21-01-2024. దీ ఆదివారంనాడు తోటపల్లిలోని జట్టు ఆశ్రమంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మన బంధువులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాం.

## స్పోర్ట్స్ ఫెస్ట్ లో రెండు బంగారు పతకాలు సాధించిన చి సిద్ధార్థ్

2023 డిసెంబర్ నెలలో అవినాశ్ కాలేజ్ కూకట్పల్లి బీహెచ్ఈఎల్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ ఫెస్ట్ లో, ఎస్.డబ్ల్యు.ఏ కోశాధికారి శ్రీ శంకర్రావు పట్నాయక్ కుమారుడు చి. ములగ సిద్ధార్థ్ పట్నాయక్, బాస్కెట్బాల్, వాలీబాల్లో 2 బంగారు పతకాలు, ట్రోఫీను గెలుచుకున్నారు.







## సిటిజన్ టైమ్స్ లో శ్రీమతి కీర్తి పట్నాయక్ కథనం


మరో మదర్ థెరిస్సా 'కీర్తి పట్నాయక్'

విశాఖపట్నం వాస్తవ్యురాలు, శిష్టకరణం ప్రముఖ సంఘ సేవకురాలు, శ్రీదేవి విజ్ఞానజ్యోతి పరిష్కార్ ఛారిటబుల్ ట్రస్టు సంస్థ వ్యవస్థాపక ఛైర్ పర్సన్ అయిన డా. శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రముఖ పత్రిక సిటిజన్ టైమ్స్ లో ప్రముఖంగా కథనం ప్రచురించడం జరిగింది. వీరికి అభినందనలు.

## అయోధ్య శ్రీరామమందిరం నిర్మాణం లో మనవారు

అయోధ్య శ్రీరామమందిరం నిర్మాణం పర్యవేక్షణ బృందంలో మన శిష్టకరణం ప్రొఫెసర్, విద్యావేత్త, ఇంజనీర్, ఐఐటి ఢిల్లీ లో సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ లో ప్రొఫెసరు గా పనిచేస్తున్న డా. కె.యస్ రావు (కొండలమహంతి శేషగిరిరావు) గారు ఉన్నారు. హృదయపూర్వక అభినందనలు. మనకెంతో గర్వకారణం.



## యన్.సి.సి.యఫ్ కార్టూన్ ప్రదర్శన లో "లాల్"

12-1-2024 నుండి 15-1-2024 వరకు విశాఖపట్నం ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ లో జరిగిన సంక్రాంతిసంబరాలు లో యన్.సి.సి.యఫ్ (నార్త్ కోస్టలాంధ్రా కార్టూనిస్ట్స్ ఫోరమ్) తరపున చక్కని కార్టూన్ల ప్రదర్శన ఏర్పాటుచేయడం జరిగినది. నాలుగురోజుల ఈ వేడుకలు చూడడానికి లక్షకుపైగా సందర్శకులు వచ్చారు. వారిలో సుమారు ఐదువేలమంది నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్ట్స్ ఫోరమ్ వారు ఏర్పాటు చేసిన సంక్రాంతి కార్టూన్ల ప్రదర్శన స్టాల్ ను సందర్శించడం జరిగింది. అందరిని ఆకట్టుకుంది. వచ్చినవారిలో చాలామంది వీడియో తీసుకోవడం, కొన్ని కార్టూన్లను ఫోటోలు తీసుకోవడం ఫ్రెండ్స్ కి పంపుకోవడంచేశారు. శర్మ, వర్మ, రఘు, ఓంకార్, పి.పి నాయుడు, టి.ఆర్ బాబు, లాల్, రాగతి పండరి, రమ, ఆరిశెట్టి సుధాకర్ తదితర నలభైమందికిపైగా కార్టూనిస్టులు వేసిన సుమారు 150 కార్టూన్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు మన శిష్టకరణ నాయకులు శ్రీమతి కూరాడ పావని, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ బగ్గాం శ్రీనివాసరావు, శ్రీ ప్రభాకరదాసు, శ్రీ బాసూరి శ్రీనివాసరావు తదితరులు సందర్శించారు. ఈ ప్రదర్శన ఏర్పాటుచేయడంలో చొరవచూపిన శ్రీ సదాశివుని లక్ష్మణరావుగారిని అభినందించారు. నభూతో నభవిష్యతిగా జరిగిన ఈ సంబరాలలో కార్టూన్ల ప్రదర్శనకు అవకాశమిచ్చిన గౌరవ రాజ్యసభసభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావుగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు యన్ సి సి యఫ్ తరపున తెలియజేశారు.



# కీర్తి కిరీటాలు

## జాతీయ స్థాయి కళలో ప్రశంస

భారత ప్రభుత్వం నుండి స్కెచింగ్ మరియు పెయింటింగ్‌లో ప్రశంస అందుకున్న రాయ్‌పూర్ వర్ధమాన కళాకారిణి ఈషా పట్నాయక్‌కు అభినందనలు. ఆమె శ్రీ బోగెల కృష్ణారావు పట్నాయక్ మరియు మంజు పట్నాయక్ కుమార్తె.




## డా. కృష్ణకు నేషనల్ అచీవర్ అవార్డు

డాక్టర్ కృష్ణ "మనస్తత్వశాస్త్రం, ప్రత్యేక విద్య విభాగంలో బెస్ట్ సైకాలజిస్ట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్" నేషనల్ అచీవర్ అవార్డ్ 2024 (2024 సంవత్సరానికి 1వ అవార్డు) అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్లగిన్ పిఆర్ & మార్కెటింగ్ గ్రూప్ ద్వారా అందించబడింది.




## రిపబ్లిక్ డే పరేడ్ లో చి. ప్రణీత నృత్యప్రదర్శన

ఢిల్లీ వాస్తవ్యులు శ్రీ రావుపల్లి బలరామ్ అమ్మాయి చి. సౌ. రావుపల్లి ప్రణీత 26-1-2024 నాడు న్యూఢిల్లీ లోని ఇండియాగేట్ వద్ద జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో తన బృందంతో కలిసి మోహినీయాట్టం నృత్యప్రదర్శన చేసారు.

ఈమె పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం, అర్ధాం గ్రామానికి చెందిన దివంగత రావుపల్లి బాబు కృష్ణారావు (కొమరాడ మండల శిష్టకరణం సంఘం మాజీ ఉపాధ్యక్షుడు) మనవరాలు.



## కార్టూన్ పోటీల్లో "లాల్" కు రెండు బహుమతులు

26-1-2024 నాడు విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానసభ, హాస్యానందం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ పోటీలలో రెండు బహుమతులు గెలిచి నిర్వాహకులనుండి ప్రశంసాపత్రాలు అందుకున్న మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు, "లాల్" అనే పేరుతో కార్టూన్లు వేస్తుంటారు.



## టైమ్స్ ఆఫ్ ఇండియా లో బాసంగి ప్రకటన

టైమ్స్ ఆఫ్ ఇండియా 20వ తారీకు వచ్చిన ఎడిషన్ లో మొదటి పేజీ లో, హైదరాబాద్ నటులు శ్రీ బాసంగి సురేష్ చేసిన అడ్వర్టైజ్మెంట్ వచ్చింది.

స్వదేశీ ప్రకటన లో ఆయన పనిముట్లు తో కళాకార వృత్తి చేస్తూ నటించిన ఫోటో.


THE TIMES OF INDIA

Modi Sarkar ki Guarantee

Indian CEO of US tech co dies in stage mishap at city event

Indian firms with Chinese directors under NSA lens

SC to get third Dalit judge in Karnataka HC CJ's elevation

SWADESH
THE HEART & CRAFT OF INDIA

Live Artfully

న్యూస్ పేపర్ లో వచ్చిన 'స్వదేశ్' యాడ్.

## డా. ఉమాగాంధీ అనువదించిన కథల ఆవిష్కరణ



28-12-2023 నుండి 7-1-2024 వరకు జరుగుతున్న విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన 34 వ విజయవాడ బుక్ ఫెస్టివల్ పుస్తక మహోత్సవం లో జరిగిన ఒక కార్యక్రమంలో మన శిష్టకరణ ఉపాధ్యాయిని, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన శ్రీమతి డా. మురహరిరావు ఉమాగాంధీ గారు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఆంగ్లం నుండి తెలుగు కు అనువదించిన "నీలూ పీలూ", "ఛికా చిక్ చిక్", "గోవా" కథలు, విజయవాడకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పుస్తక ప్రియుల మధ్య, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. 2022 వ సంవత్సరం లో నేషనల్ బుక్ ట్రస్ట్ మరియు మన విద్యాశాఖ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో రాసిన చక్కని బొమ్మల కథలు. వీటిని ఈ నూతన సంవత్సరంలో అద్భుత వేదికపై 4-1-2024 నాడు ఆవిష్కరించిన NBT సంచాలకులు మరియు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ పత్తిపాక మోహన్ గారికి, ప్రముఖ బాల సాహితీ వేత్త, ఆకాశ వాణి పూర్వ సంచాలకులు శ్రీమతి వింజమూరి కృష్ణ కుమారి గారికి, విజయవాడ పుస్తక మహోత్సవ కార్యదర్శి శ్రీ కె.లక్ష్మయ్య గారికి, ఇంద్రాణి గారికి (అరవింద పాఠశాల కార్యవర్గం), చావెళ్ళ శ్రీనివాస్ గారికి, ప్రముఖ బాల సాహితీ వేత్త విమర్శకులు, ఇంకా ఎందరో ప్రముఖులకు కృతజ్ఞతలు. పిల్లలకు ఆశీస్సులు. ఈ పిల్లల కథలను పిల్లలతోనే పుస్తక సమీక్ష జరిపించడం విశేషం.

వీరికి హృదయపూర్వక అభినందనలు. శ్రీమతి డా. మురహరిరావు ఉమాగాంధీ గారు మాకెంతో గర్వకారణం.

*సదాశివుని లక్ష్మణరావు*

# సంపాదకీయం

## ప్రత్యక్ష రాజకీయ పార్టీలలో మనవారు

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

మన కులం ఎక్కువగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఈసారి లోకసభ మరియు అసెంబ్లీ ఎలక్షన్ల్స్ కు హడావిడి రంగం సిద్ధమైంతుంది. ఇంతకుముందు కంటే కూడా ఈసారి మన వారు వివిధ పార్టీల్లో చేసే కార్యక్రమాలు ఎంతైనా అభినందనీయం. మాకు లభించిన అంతవరకు రాజకీయాల్లో శిష్టకరణాలు అనే శీర్షిక కింద కవర్ చేసాము. వైఎస్ఆర్సిపి లో గాని ఇటు తెలుగుదేశంలో గానీ మరియు బీజేపీ, జనసేన లో కూడా మనవారు ఉత్సాహంగా పాల్గొని ఒక ఎమ్మెల్యే టికెట్ ని ప్రతిపాదించే దిశగా ఎదిగినందుకు హర్షణీయం.

ఇంతవరకు పరోక్షంగా మనవారు మన కుల ప్రాతినిధ్యం వహించారు.

ఈ రోజుల్లో శిష్టకరణం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్టుగా ప్రముఖంగా తెలువుతున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి, నామినేటెడ్ పదవులే కాకుండా చట్ట సభల్లో కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రాతినిధ్యము వహించేటట్టుగా చేసుకోవాలి. ఎవరు ఏ పార్టీలో ఉన్న తమ పార్టీలలో గ్రూపులుగా లేకుండా కనీసం మనం సంఘీభావంగా ఉంటే, మన ఐక్యత ఆ పార్టీలో మనలని ముందు స్థానంలో నిలబెట్టేటట్టు చేస్తుంది.

ఇది రాజకీయంగా నిలబడడానికి వేరే వారి ద్వారా అణగదొక్కకుండ ఉండడానికి పనిచేస్తుంది.

ఈ మూడు నెలల్లో చేసేదే మనకి మిగతా ఐదు సంవత్సరాల వరకు ఎదగడానికి ఉపయోగపడుతుంది.

మనము ఓబీసీ అని ఎంత ప్రయత్నం చేసినా ఈ పార్లమెంట్ సమావేశాల్లోపల వచ్చేటట్లు చేస్తే బాగుంటుందని పెద్దలకు మనవి.

ఎలక్షన్ అయిపోతే ఎలా ఉంటుందో చెప్పలేము. ఇది బహుశా మన నాయకులు గుర్తించి ఆ ప్రకారము ఓబీసీ సాధనలో ముందంజ వేస్తామని ఆశిస్తున్నాము.

**"సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు"**

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## క్షేత్రస్థాయిలో గ్రామాల్లో సేవలు

***ఇంతకు ముందు గ్రామాల్లో స్థిరపడిన కమ్యూనిటీ సభ్యులు ఇప్పుడు కమ్యూనికేషన్ ఛానల్స్ లేదా సాధనాలు అందుబాటులో లేనందున సంఘం యొక్క రాష్ట్ర మరియు జాతీయ నాయకులతో చాలా అరుదుగా కనెక్ట్ అయ్యేవారు. క్షేత్రస్థాయిలో నివసిస్తున్న కమ్యూనిటీ కుటుంబ సభ్యులకు సేవ చేయాలని మన శిష్టకరణాలలో ఒకరు నిర్ణయించుకున్నారు మరియు ఈ సభ్యులను జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులతో కూడా అనుసంధానించారు. గ్రామీణ సమూహాలతో పూర్తిగా సంబంధం ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ అధికారి శ్రీ పోలాకి అప్పారావు గురించి లేఖ ప్రస్తవించు చున్నది. ఆయన జీవిత ప్రయాణం గురించి తెలుసుకుందాం.***

***దయచేసి మీ చదువు మరియు ఉద్యోగ సర్వీస్ గురించి క్లుప్తంగా చెప్పండి.***

నేను పల్లెటూరి వాతావరణం నుంచి వచ్చాను. ఎల్.రావివలస గ్రామంలో ప్రాథమిక స్థాయి, పీయూసీ, ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా బొబ్బిలి రాజా కళాశాలలో గ్రాడ్యుయేషన్ చదివాను. చదువు పూర్తయ్యాక 1968లో ఇరిగేషన్ శాఖలో వర్క్స్ వర్క్స్ ఇన్స్పెక్టర్ గా, 1973లో వ్యవసాయ విస్తరణాధికారిగా చేరాను. నా సర్వీసులో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. విజయనగరం జిల్లా స్థాయిలో అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశాను. పదవీ విరమణ తర్వాత కూడా పార్వతీపురం యూనిట్ పింఛనుదార్ల సంఘానికి జాయింట్ సెక్రటరీగా ఉన్నాను.

***మీ క్షేత్రస్థాయి కమ్యూనిటీ కార్యకలాపాల గురించి మేము విన్నాము. దయచేసి మాతో పంచుకోండి.***

నేను అత్యంత వెనుకబడిన జిల్లా, విజయనగరంలోని మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి వచ్చాను, ఇక్కడ మన కమ్యూనిటీ సభ్యులు చాలా పేదవారు. నా సర్వీసు మొత్తంలో గ్రామాల్లోనే ఉంటున్న ఈ సభ్యులకు నా సేవలను అందించాను. అలా నాలుగైదు మండలాల్లో కార్తీక వనసమారాధనతో సహా అన్ని సామాజిక కార్యక్రమాలకు జాతీయ, రాష్ట్ర, జిల్లా శిష్టకరణం నాయకులు, స్థానిక గ్రామ ప్రజలకు మధ్య వారధిగా మారాను.

***రాష్ట్ర స్థాయిలో కమ్యూనిటీ సమావేశాల్లో మీరు పాల్గొనడం గురించి ఏమిటి?***

ఒడిశా, చత్తీస్ గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ మొదలైన రాష్ట్రాలలో జరిగిన శిష్టకరణం జాతీయ సభలలో స్వర్గీయ శ్రీ ఎ.వి.జగన్నాథరావు పట్నాయక్, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు వంటి జాతీయ, రాష్ట్ర నాయకులతో కలిసి పాల్గొన్నాను. కొమరాడ మండలం నుంచి పెద్ద సంఖ్యలో అఫిడవిట్లు సేకరించి దళవ సుబ్రహ్మణ్యం కమిషన్ కు మన సమాజంలోని పేదరికం నిజస్వరూపాన్ని అందించడంలో నేను కీలక పాత్ర పోషించాను. ఐస్కా నాయకులు నా సేవలను గుర్తించి సన్మానించారు.

***మేము అర్థం చేసుకున్నట్లుగా మీరు మా కమ్యూనిటీ యొక్క అనేక ఇతర కార్యకలాపాల్లో ఉన్నారు. దయచేసి వాటి గురించిమాకు చెప్పండి.***

సంప్రదించు ఫోన్ నంబర్లతో మన ప్రాంత సభ్యుల పూర్తి సమాచారం, ఏపీ రాష్ట్రంలో బీసీ హోదా సాధించడంలో శిష్టకరణాల చరిత్రతో శిష్టదర్శిని అనే అందమైన పుస్తకాన్ని సంకలనం చేసి ప్రచురించాను. ఇది చాలా ఉపయోగకరమైన



| | |
|---|---|
| **తండ్రి:** | స్వర్గీయ శ్రీ పోలాకి కూర్మనాథం |
| **తల్లి:** | స్వర్గీయ శ్రీమతి పోలాకి (ప్రతాపరావు) అప్పలనర్సమ్మ |
| **భార్య:** | శశ్రీమతి పోలాకి (పట్నాయక్) అమ్మాజీ |
| **కుమారుడు:** | శ్రీ పి.కె.ఎస్ ముఖర్జీ |
| **కోడలు:** | సాయి లక్ష్మి |
| **కూతుళ్లు:** | శ్రీమతి గొడబ జ్ఞాన రత్నం , భర్త స్వర్గీయ జి.రామభద్రరావు<br>శ్రీమతి ప్రతాపరావు ఉషారాణి , భర్త స్వర్గీయ గౌరీశంకర్<br>శ్రీమతి పట్నాయక్ సుధారాణి , భర్త శ్రీ రాజు |
| **:స్వస్థలం** | జిల్లా విజయనగరం ,గోపన్నవలస |

సంకలనం. జియ్యమ్మవలస, బొబ్బిలి, పార్వతీపురం, కురుపాం మండలాల్లో సంఘాల ఏర్పాటులో సీనియర్ నేతగా కీలక పాత్ర పోషించాను. 1994లో కొమరాడ మండల శిష్టకరణ సంఘాన్ని స్థాపించి, 2005 వరకు ఆ సంఘానికి అధ్యక్షుడయ్యే వరకు మార్గనిర్దేశం చేశారు. అధ్యక్షునిగా పదవీ విరమణ చేసిన తర్వాత మెరిట్ విద్యార్థులను గౌరవించడం, నిరుపేద శిష్టకరణం కుటుంబాలకు సాయం చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టాను.

ఆలిండియా శిష్టకరణం సంఘంలో మూడేళ్ల పాటు ఈసీ మెంబర్ గా పనిచేశాను. బెర్హంపూర్ లో ఆల్ ఇండియా శిష్టకరణం సంఘం నన్ను లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుతో సత్కరించింది.

***దయచేసి మన యువతకు మీ సందేశం.***

యువత మన శిష్టకరణం కులం గొప్పతనాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఇతర శిష్టకరణం ప్రజలకు నిచ్చెన ఎక్కడానికి సహాయపడటానికి ప్రయత్నించండి మరియు సాధ్యమైనంత వరకు పేద విద్యార్థులు విద్య, పోటీ పరీక్షలు మొదలైన వాటిని అభ్యసించడానికి సహాయపడండి. ఎల్లప్పుడూ మన జెండాను ఎత్తుగా ఉంచడానికి ప్రయత్నించండి.

***లేఖ రెగ్యులర్ రీడర్, కమ్యూనిటీ లైఫ్ టైమ్ అవార్డ్ సాధించిన శ్రీ అప్పారావు గారికి, ఆయన సమాజసేవలు కొనసాగాలని, ఆయురారోగ్యాలు కలగాలని లేఖ ఆకాంక్షిస్తోంది.***

*-- ఇంటర్వ్యూ సదాశివుని లక్ష్మణరావు*
*-- సంకలనం మంత్రి నరసింహారావు*

# ఆలంబన క్షేత్రం

## గిరిజన గ్రామాల్లో వస్తువుల వితరణ

తేదీ 10-1-2024, బుధవారం అల్లూరి జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాల్లో భారత్ వికాస్ పరిషత్, లయన్స్, రోటరీ క్లబ్ లతరపున పాడేరు దగ్గర గల గిరిజన గ్రామం దూరి వీధిలో ప్రజలకు, నిత్యావసర వస్తువులు, బట్టలు, దుప్పట్లు, తువాలు, పిల్లలకు పాఠశాలకు పనికివచ్చే పుస్తకాలు పరీక్ష పేడ్లు, ఆట వస్తువులు ఇలాంటి ఎన్నో వస్తువులు వితరణ గావించి, వారితో పాటు సహపంక్తి



భోజనము చేసి సమాజం పట్ల, ముఖ్యంగా గిరిజనుల పట్ల మా బాధ్యత నెరవేర్చాము - శేఖరమంత్రి ప్రభాకర్

## సుధారాణి ట్రస్ట్ సంక్రాంతి దుస్తుల పంపిణీ



సీతానగరం మండలం, బగ్గందొరవలస గ్రామంలో సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ (గౌరవ అధ్యక్షులు కీర్తి శేషులు MP నారాయణరావు గారు) విజయనగరం ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు MPG. ఈశ్వర రావు చేతులు మీదుగా పేదవారికి చీరలు, లుంగీలు, తువ్వాళ్ళు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అధికారి నారాయణరావు, మాజీ CDC ఛైర్మన్ రామకృష్ణ, ధర్మా రావు, శంకర రావు మరియు MP. తిరుపతి రావు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

శ్రీ కుప్పిలి కృష్ణమూర్తి గారు సత్య సాయి సేవా సంస్థ ద్వారా నెల్లూరు, కావలి నగరంలో చలికి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.



## డా. అరికతోట కనక రాజు విరాళాలు – జనవరి 2024



1. శ్రీకాకుళం జిల్లా పాలకొండ సమీపంలోని తంపటపల్లిలోని అమ్మఒడి అనాధాశ్రమానికి రూ. 6000 చెల్లించారు. ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసిన తర్వాత ఆనంద్ పాల్ దీనిని స్థాపించారు. సీతంపేట, పాలకొండలో నిరుపేద గిరిజనులే దాదాపు 36 మంది విద్యార్థులు 6 నుంచి ఇంటర్ వరకు చదువుతున్నారు. అందరూ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఈ ఏడాది శ్రీకాకుళంలోని ఐ.ఐ.ఐ.టీ లో ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. పేదలు మరియు నిస్సహాయుల ప్రయోజనాల కోసం ఇది గత 10 సంవత్సరాల నుండి నడుస్తోంది. డా. అరికతోట కనకరాజు 5 సంవత్సరాల నుండి ఆశ్రమం మంచి పద్ధతిలో నడపడానికి సహకరిస్తున్నారు.



2. ఆలయాలకు, పండితులకు 25 గంటల పంచాంగాలను పంపిణీ చేశారు.



3. టెక్కలిలోని అమ్మప్రేమ అనాధ ఆశ్రమానికి రూ. 6000 విరాళం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న 48 మంది విద్యార్థులను దత్తత తీసుకున్నారు. దీనిని విశ్రాంత ఉపాధ్యాయుడు కె. రామారావు, 10 ఏళ్ల నుంచి సొంత భవనంలో నడుపుతున్నారు. విద్యలో విద్యార్థుల పెరుగుదలకు ప్రతి సంవత్సరం డా. కనక రాజు సహకరిస్తున్నారు.



4. రూ. 6000 విరాళం అరుణోద్య సేవా సంస్థ, రాజం ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న 30 మంది విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఇది 10 సంవత్సరాల నుండి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రవిగారిచే నిర్వహించబడుతుంది. విద్యార్థుల చదువు, జీవనం కోసం ప్రతి సంవత్సరం డా. కనక రాజు సహకరిస్తున్నారు.




5. సంక్రాంతిని పురస్కరించుకుని ఓల్డేజ్‌హోమ్‌తో పాటు యాచకులకు 30 మందికి దుస్తులు పంపిణీ చేశారు. 15 మంది సభ్యులకు చీరలు, నైటీలు, లుంగీలు, తువ్వాలు అందించి శ్రీకాకుళంలోని షిర్డీ సాయి దేవాలయం సమీపంలోని ఖ్యాతి ఫౌండేషన్ ఓల్డేజ్ హోమ్, ద్వారకానగర్‌లో బస చేశారు. దీనిని శ్రావణి అనే యువతి తన తల్లిదండ్రుల స్ఫూర్తితో ఎలాంటి ఆర్థిక సహాయం లేకుండా నడుపుతోంది. ఇల్లు బాగా నడుస్తుంది కానీ ఆర్థిక సహాయం కోసం వృద్ధాశ్రమం గురించి ప్రజలకు తెలియకపోవచ్చు. ఆలయాల్లోని యాచకులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతికి బిచ్చగాళ్లకు పంపిణీ చేసే విధంగానే చేస్తున్నాను.



6. శ్రీకాకుళం సాయినగర్ కాలనీలో నూతన సాయి మందిర నిర్మాణానికి శ్రీ షిర్డీ సాయి మందిర కమిటీకి 5000 రూపాయలు విరాళంగా అందజేశారు.

## మదర్ థెరీసా క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



(30/12/2023) అనగా శనివారం ఉదయం, అనంతగిరి మండలం బొర్రా గుహలు దగ్గర ఉన్న టోకూరు పంచాయతీలో, టోకూరు, లింబగుడ, కుమ్మరివలస గ్రామలలో ఉన్న నిరుపేద గిరిజనులు అయిన సుమారు 100 మందికి విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న "మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్" అధ్యక్షులు & ఫౌండర్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు జాన్సీరాణీ, సాయి తనీష్, కిరణ్ పాల్గొన్నారు.

మఖ్య అతిథిగా టోకూరు పంచాయతీ సర్పంచ్ కిల్లో మొస్యా, గ్రామ పెద్ద నరాజి దొన్ను, నడిమివలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నరాజి మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన సలహా మరియు తోడ్పాటు అందించిన బి.ఎడ్ క్లాస్ మిత్రుడైన మల్లేశ్వరరావుకి, అలాగే ఈ కార్యక్రమానికి వ్యయ ప్రయాసలునోర్చి, సొంత ఖర్చులతో తాటిపూడి గ్రామం నుండి, మహిళ అయినా కూడా అంత దూరం ప్రయాణించి వచ్చిన స్నేహితురాలు, 10th క్లాస్మేట్ అయిన ఝాన్సీరాణికి ధన్యవాదాలు తెలియచేసిన శ్రీ ట్యాడ ప్రసాద్.

# ఆలంబన క్షేత్రం

## అల్లిపురంలో సంక్రాంతి కానుకలు పంపిణి మరియు క్యాలెండరు ఆవిష్కరణ



సంక్రాంతి కానుకలు పంపిణీ విశాఖపట్నం జిల్లా శిష్టకరణ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లిపురం శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో సంక్రాంతి కానుకలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పెద్దలు, ఇంటక్ నాయకులు శ్రీ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ శిష్టకరణ కుల బంధువులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో శిష్టకరణాల చిరకాల ఓబీసీ ఆకాంక్ష నెరవేరగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి ప్రసంగిస్తూ ఓబీసీ సాధించుకోవడం ద్వారా శిష్టకరణాల స్థితిగతులు మెరుగుపడతాయన్నారు. జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో శిష్టకరణ సంఘాల నాయకులు శ్రీయుతులు ఆరికతోట చంద్రమౌళి, డాక్టర్ సుధాకర్ పట్నాయక్, సత్యారావు, డొంకాడ అనిల్ కుమార్, జయతి ఉమామహేశ్వరరావు, హెచ్. ఎం పాత్రో, ఎన్. నరసింహరావు, ఎస్. రమేష్, కే. చంద్రమోహన్, డి. హరనాథ్, గోపీ, శ్రీనివాసరావు, మానాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు. సందడిగా సాగిన ఈ కార్యక్రమం లో కొందరు బంధువులకు సంక్రాంతి కానుక కింద నిత్యవసర వస్తువులు చీరలు అందజేయడం జరిగింది.

## కీ.శే. ఏ.వి.జె వివాహ వార్షికోత్సవ వితరణ



శ్రీ స్వాతి వాసంతి కల్చరల్ అకాడమీ, కీ.శే. శ్రీ ఏవి జగన్నాథరావు పట్నాయక్ పాల రాతి విగ్రహం రాజాం దరి కంచరాణ పాలరాతి మందిరంలో స్వర్గీయ ఏ.వి.జే గారి కుటుంబ సభ్యులు, తేది 05. 01. 2024 శుక్రవారం, సాయంత్రం 3 గంటలకు ఏ.వి.జే గారి క్యాలెండర్ వారి సతీమని శ్రీమతి లీలాకుమారి గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏ.వి.జే గారి కుటుంబసభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 1000 మంది పేదలకు బట్టలు పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. వచ్చిన ప్రతీ ఒక్కరికి ఆహారపొట్లాలు, నూతన సంవత్సర క్యాలాండర్, బట్టలు పంచిపెట్టారు. శ్రీ ఏ.వి.జే గారి కుటుంబ సభ్యుల అందరూ ఒకే మాటపై మద్దతుగా శ్రీ స్వాతి వాసంతి కల్చరల్ అకాడమీ.. అంకితభావం ఈవెంట్ అంతట స్పష్టంగా కనిపించింది... కుటుంబ సభ్యుల ఉదార సహకారాల వల్ల ఈ కార్యక్రమం విజయం సాధ్యమైంది. పెద్ద ఎత్తున గ్రామప్రజలు, వారి వ్యాపార సిబ్బంది పాల్గొన్నారు. పలువురు బంధువులు నేతలు ఏ.వి.జే గారి సేవలను కొనియాడారు.

## మదర్ తెరిసా క్లబ్ సంక్రాతి వితరణ

13/01/2024 న "మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్" ప్రతి సంవత్సరం లాగానే విజయనగరం పట్టణంలో ఉన్న సుమారు 30 మంది నిరుపేదలు అందరిలాగే సంక్రాంతి పండుగ 3 రోజులు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో, పండగకి కావలసిన నిత్యావసర సరుకులు, మరియు దుప్పట్లు, "మదర్ తెరిసా సేవా సంఘం" అధ్యక్షులైన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, సభ్యులు శ్రీనివాస్, ఝాన్సీ, తనీష్, సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

## శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సేవా కార్యక్రమము 24

శ్రీ బగ్గాం రాజేష్ కుమార్, B. Tech, MBA గారు, వయస్సు 42 సంవత్సరాలు, శివ జ్యోతి ఎనక్లేవ్, అయ్యన్నకోనేరు, విజయనగరం వాస్తవ్యులు. సంతానం ఒక కుమారుడు.

ఒకప్పుడు ఉన్నతంగా, ఉద్యోగం, వ్యాపారం చేస్తూ, నలుగురికి సహాయం చేస్తూ, జీవించిన వ్యక్తికి విధి వక్రించి,

- గత సంవత్సరం డిసెంబర్ నెలలో బ్రెయిన్ హేమరేజ్ వ్యాధి మరియు మేజర్ ఆపరేషన్ జరిగి, తదుపరి పెరాల్సిస్ వచ్చి, ఎడమ చెయ్యి, ఎడమ కాలు పనిచేయుట ఆగిపోయింది. ట్రీట్మెంట్ కొనసాగుతుంది... ఇది దీర్ఘకాలిక వ్యాధి కావడంతో కోలుకోవడం సమయం పడుతుండడం వల్ల ఫిజియో థెరఫీ, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ కష్టమై, మన గ్రూప్ ని ఆశ్రయించారు. ఈ విషయమై మన శిష్ట హెల్పింగ్ హేండ్స్ టీం సభ్యులు శ్రీ పెదపెంకి హరి కృష్ణ గారు స్వయం గా వారి ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి వారి గురించి వివరాలు తెలుసుకుని వీరికి సహాయం చాలా అవసరం అని నిర్ధారించారు.

సహాయం చేసే వారు మన సంస్థ కోసం ప్రత్యేకంగా కేటాయించిన

శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ మొబైల్ నెంబరు:

90630 29716 కు ఫోన్ పే ద్వారా గానీ లేదా దిగువన ఇవ్వబడ్డ బ్యాంక్ అకౌంట్ నెంబరు కు ట్రాన్స్ఫర్ చేయ వచ్చును.

బ్యాంక్ అకౌంట్: శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ

బ్యాంక్ పేరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ నెంబరు: 018512010001226

అకౌంట్ టైప్: సేవింగ్స్

బ్రాంచ్: అక్కయ్యపాలెం, విశాఖపట్నం

IFSC: UBIN0801852

## ఏ.వి.జె స్మృతి వనం వద్ద వెయ్యి మంది పేదలకు నూతన వస్త్రాలు



14-1-2024 ఆదివారం నాడు రాజాం మండలంలోని కంచరాం గ్రామంలో శిష్టకరణ బిసి సాధన కమిటీ అధ్యక్షుడు ఏవీ జగన్నాథ రావు పట్నాయక్ స్మృతి వనం వద్ద వెయ్యి మంది పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. జె యల్ కె టైల్స్ ఎం డీ శ్రీ ఏవీఎస్ఎస్ కృష్ణార్జున తన తండ్రి ఏవీ జగన్నాథరావు పట్నాయక్ జ్ఞాప కార్ధం వీటిని పంపిణీ చేశారు. అంతకుముందు స్మృతివనం వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల నృత్యాలు, గాలిపటాలు ఎగరవేయడం, తదితర కార్యక్రమాలతో ప్రాంగణం సందడిగా కనిపించింది. కార్యక్రమంలో ఏ వీ రమణమ్మ. ఏ వీ లీలాకుమారి, ప్రియాంక, మురారి, లీలావసంతి, ఉరిటి గోపాలరావు, శ్రీనివాసరావు, అమిటి రాజేశ్వరరావు, వైఎస్సార్సీపీ నాయకుడు పొట్నూరు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. ఇంతచక్కని సేవాకార్యక్రమం నిర్వహించినందుకు వీరికి అభినందనలు.

## రాజాం సంఘం సంక్రాంతి చీరల పంపిణి



రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో రాజాం, రేగిడి, G. సిగడం, సంతకవిటి, వంగర మండలాలలో శిష్టకరణ ఆడపడుచులకు సంక్రాంతి చీరలను అందజేయటం జరిగింది. సంఘం సంక్రాంతి వేడుక కన్వీనర్ కూరాడ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పక్కి నాగేంద్రరావు, ఉరిటి శశిభూషనరావు, కళ్లేపల్లి శ్రీనివాస్, కొండవలస మధుసూదనరావు, బలివాడ నాగేశ్వరరావు, ఆమిటి శ్రీరాములు, కుప్పిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## వృద్ధ జనాశ్రమంలో ఆదిత్య వాకర్స్ వితరణ



ఆదిత్య వాకర్స్ అధ్యక్షులు గవర్నమెంట్ పేదలకు 70 మంది వివిధ జనాశ్రమ ఆశ్రితులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు అందరికీ మిఠాయిలు బిస్కెట్లు వాకర్స్ అందజేశారు

ఈ కార్యక్రమంలో బుద్ధ జనాశ్రమ నిర్వాహకులు వీరన్న బిఏఎల్ ప్రసాద్ డాక్టర్ సోమేశ్వర రావు కె కృష్ణమూర్తి ప్రముఖ విజయనగపిస్తూ డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ రేగిడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## శిష్ట హెల్పింగ్ హాండ్స్ వారి అభ్యర్ధన

శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ వారి అభ్యర్ధన. ప్రియమైన బంధువులకు విజ్ఞప్తి. మన 24 వ సేవా కార్యక్రమం... శ్రీ బగ్గాం రాజేష్ కుమార్ గారి కుటుంబానికి నిలదొక్కుకోవడానికి చేయూత ఎంత అవసరమో... స్థిర పడటానికి ఉద్యోగం కూడా కావాలని అంటున్నారు. రాజేష్ గారి సతీమణి చదువుకున్నారు. సిస్టమ్ నాలెడ్జ్ కూడా వుంది. విజయనగరం పరిసర ప్రాంతంలో, మన బంధువులకు ఎవ్వరూ అయినా జాబ్ రిఫర్ చెయ్యగలిగితే అడ్మిన్స్ కి మెసేజ్ చెయ్యండి. అంతా శుభం గా జరిగితే, మీ రిఫరెన్స్ మరియు మీ ప్రయత్నం గ్రూప్ లో తెలియపరుస్తాము.

## హాస్టల్ లో నిత్యావసరాల పంపిణి

మానవత్వంతో పేదలకు సహాయ పడటంలో ఎంతో ఆనందం ఉంటుందని... టిడిపి బీసీ సాధికారికత



శిష్టకరణాల రాష్ట్ర కన్వీనర్, అక్కు మహంతి రాజా అన్నారు.

మచిలీపట్నం పరాసు పేటలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో మంగళవారం తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా హాస్టల్లోని విద్యార్థులకు నిత్యవసర సరుకులు అందజేసి, కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మదర్ తెరిసా క్లబ్ సహాయం



18/01/2024 న ఉదయం, అయ్యన్నపేట ఊరు చివర ఉన్న చెంచులు కాలనీలో మొన్న రాత్రి అగ్ని ప్రమాదం జరగగా, అక్కడ ఉన్న 6 కుటుంబాలు వారు కట్టు బట్టలతో బ్రతికి బయటపడ్డారు. కానీ ఈ అగ్ని ప్రమాదంలో 6 ఇల్లులు పూర్తిగా, & ఇంటిలో ఉన్న అన్ని వస్తువులు, బట్టలు, పిల్లలు పుస్తకాలు తో సహా అగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయారు. ఈ విషయం తెలుసుకొని "మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులైన శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ మరియు కార్యదర్శి శ్రీమతి శ్రావణిలు అక్కడకు వెళ్లి, వారికి వారం రోజులకు సరిపడా 10 రకాల నిత్యవసర వస్తువులు, మరియు దుప్పటి, టవల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సంఘం వారి సేవాకార్యక్రమం

9-1-2024 నాడు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మరియు ఆలిండియా శిష్టకరణసంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. శ్రీనివాస్ పట్నాయక్ గఆధ్వర్యంలో చలితీవ్రత అధికంగా ఉన్న ఈ రోజుల్లో శ్రీకాకుళం పట్టణంలోని ప్రధానరహదారి ఫుట్ పాత్ లమీద నివసిస్తున్న నిరుపేదలయిన అనాథలకు కొత్త దుప్పట్లను అందజేశారు. శిష్టకరణసంఘం వారి సేవాకార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంచేసినట్టు అధ్యక్షుల వారు తెలిపారు.



## గరివిడి శిష్టకరణ సంఘ సంక్రాతి వస్త్ర పంపిణి

13-1-2024 శనివారం నాడు గరివిడి శిష్టకరణ సంఘ భవనంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆర్థికంగా వెనుక బడిన బంధువులకు వస్త్ర పంపిణీ జిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎంపి గౌరీశ్వరరావు, గౌరవ అధ్యక్షులు శ్రీ ఆర్. ఆనంద్ పట్నాయక్ చేతుల మీదుగా జరిగింది. గరివిడి శిష్టకరణ కల్యాణమండపం లో జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ ఎంపి గౌరీశ్వరరావు మాట్లాడుతు అందరు కలిసి కట్టుగా ఉంటు, ఐకమత్యంగా ఉండాలని, జిల్లాలో గల శిష్ట కరణ కుల బంధువులు అందరకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిష్టకరణ సంఘం ఉపధ్యక్షుడు శ్రీ ఎల్. ప్రభాత్ కుమార్, గరివిడి సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ కొట్టు రామక్రిష్ణ, గౌరవ అధ్యక్షులు శ్రీ వి. వెంకటేష్, వ్యవస్థాపకులు శ్రీ పి. వి. రమణ, కార్యవర్గ సభ్యులు ఆర్. గోవిందరావు, పరమేశ్వరరావు, ఆర్. నాగేశ్వర రావు, బాలాజి, కొట్టు ఉమా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. శంకర రావు, మరియు, గరివిడి, గుర్ల మరియు మెరక ముడి దాము మండలాల కుల బంధువులు పాల్గొన్నారు.



## అనురాగ నిలయంలో భోజనాలు, పండ్లు, స్వీట్లు, నూతన వస్త్రాలు పంపిణీ

సంక్రాంతి సంబరాలలో భాగంగా ఇటీవల ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన సోదరులలో ఒకరైన శ్రీ పోలుమహంతి వెంకట సాయి రాజేష్ (District Fire Officer, పార్వతీపురం) గారి జన్మదినం పురస్కరించుకొని 17-1-2024 నాడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న అనురాగ నిలయం, మగట పల్లి రమణమూర్తి, నాగజ్యోతి, ధీరజ్ వారి సౌజన్యంతో వృద్ధాశ్రమం లో నున్న వృద్ధులకు, బాల బాలికలకు నలభై మందికి భోజనాలు, పండ్లు, స్వీట్లు, నూతన వస్త్రాలు శ్రీ సి వి యన్ మూర్తి దంపతులు, శ్రీ మంచు ఆనంద రావు చేతుల మీదుగా అంద జేశారు. ఈ అనాధశ్రమం నిర్వాహకులు శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు, బలివాడ మల్లేశ్వర రావు, సంస్థ సిబ్బంది లలిత, ఆశ, భవాని, జయమ్మ, అప్పలనరసమ్మ, సాయి, ప్రకాష్, సర్వేశ్వర రావు, యుగంధర్ గార్ల సేవలను ఫ్యూచర్ క్లౌడ్ కన్సల్టింగ్ యజమాని బి. వి. ఎన్. ఎస్ ప్రభు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ డాక్టర్ పి. జగన్మోహన రావు, ప్రముఖ ఫిజియథెరపి నిపుణులు డాక్టర్ బగ్గాం శ్రీనివాస పట్నాయక్, పి. ప్రభాకర రావు, మనోజ్( A. O Rims Srikakulam), ప్రశాంత్, వసుమతి, భారతి, కల్యాణి, రమ్య, డాక్టర్ సుకృత, సుజాత, హరిబాబు, ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



# ఆలంబన క్షేత్రం

## అన్నదాన పథకానికి రూ. 10 లక్షల విరాళం

సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి శ్రీకాకుళం జిల్లా పలాస కాశీ బుగ్గకు చెందిన భక్తురాలు శ్రీమతి రఘుపాత్రుని హేమలత రూపాయలు 10 లక్షల విరాళాలని అందించారు ఆలయానికి విచ్చేసిన ఆమె రూపాయలు ఐదు లక్షల విరాళాలని నగదు రూపంలోనూ మరో 5 లక్షల చెక్కు రూపంలో అందజేశారు.



## పట్టణ నిరాశ్రయుల వసతిగృహం కు వితరణ

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల భవనంనకు (ఫైర్ ఆఫీస్ ఎదురుగా) శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ గారి సొంత నిధులతో రైస్ బ్యాగ్, ఆయిల్ పేకట్లు, చింతపండు, సబ్బులు, అందించారు.

- త్యాడ రామకృష్ణారావు (బాలు)

పుట్టిన రోజులు, జయంతి, వర్ధంతి, ఏ సందర్భమైనా, అన్నదానం, అల్పాహారం, మరి ఏ వంటసరుకులైనా దానం చేయుటకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 8466087609; 8500292286




## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

**సంప్రదించండి : 8074800939**

## పార్వతీపురం లో సంక్రాతి వితరణ

2-01-2024 నాడు సంక్రాంతి పండగ సందర్భాన్ని పురస్కరించుకుని మన శిష్టకరణ ప్రముఖులు, సేవాతత్పరులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం ప్రధానకార్యదర్శి అయిన శ్రీ బెలగాం జయప్రకాశ్ నారాయణ (జయబాబు) గారి ఆధ్వర్యంలో ప్రతీయేటా నిర్వహించినట్టే ఈ యేడాదికూడా పార్వతీపురం పట్టణానికి చెందిన ఆర్థికంగా వెనుకబడిన శిష్టకరణ కుటుంబాలకు శిష్ట కరణ సంఘ పెద్దల సమక్షంలో సంక్రాంతి కానుకల పంపిణీ జరిగినది. మొత్తం 50 కుటుంబాలకు అందజేసిన సంక్రాంతి కానుకలలో భాగంగా నిత్యావసరసరుకులు పసుపు, పంచదార 1/2 కేజీ, బియ్యం 3 కేజీ, కందిపప్పు 1/2 కేజీ, శనగపప్పు 1/2 కేజీ, నూనె 1/2 కేజీ, బంగాళాదుంపలు 1 కేజీ, ఉల్లి పాయలు 1 కేజీ, (500 రూపాయలు విలువ), కొత్త బట్టలు చీరలు, పంచ తువ్వాలు, యాపిల్ పండ్లు, నారింజ పండ్లు మరియు కనుమ రోజు ఖర్చు నిమిత్తం 500/- నగదు రూపంలో అందించడం జరిగింది.



## శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ సంక్రాతి వితరణ

12-01-2024 నాడు విజయనగరం పట్టణంలోని శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు కొత్తబట్టలు, నిత్యావసరాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మన శిష్టకరణ ప్రముఖులు, రిటైర్డు గ్రామీణ బ్యాంకు మేనేజరు అయిన శ్రీ ఆరిగతోట తిరుపతిరావుగారు ఈ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## డా. కె. లక్ష్మణ్ కి శిష్టకరణ ఆత్మీయ సమ్మేళన సభలో ఘనసన్మానం

7-1-2024 ఆదివారం నాడు ఉదయం విశాఖపట్నం రైల్వే న్యూకోలనీలోని సుబ్బలక్ష్మికళ్యాణమండపంలో జరిగిన శిష్టకరణ ఆత్మీయసమ్మేళనంలో గౌరవ రాజ్యసభ సభ్యులు, బిజేపి ఓబిసిమోర్చా జాతీయఅధ్యక్షులు డా. కోవ లక్ష్మణ్ ని ఆలిండియా శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగ ఇతర సంఘం కార్యవర్గసభ్యులు, 300 మందికిపైగా శిష్టకరణప్రతినిధుల సమక్షంలో పూర్ణకుంభస్వాగతం, వేదాశీర్వచనం తోపాటు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. తదుపరి గజమాలాలంకృతుల్ని చేసి చక్కని సన్మానపత్రాన్ని చదివి అందజేశారు. అలాగే మరో ముఖ్యఅతిథి గౌరవ రాజ్యసభసభ్యులు శ్రీ జివియల్ నరసింహారావు ని సన్మానించారు. సామాజికంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన శిష్టకరణాలను కేంద్ర బిసి జాబితాలో చేర్పించుటకు తమవంతు కృషిచేస్తామని బిజేపి ఓబిసిమోర్చా జాతీయ అధ్యక్షులు గౌరవ రాజ్యసభసభ్యులు డా. కె. లక్ష్మణ్ మరియు గౌరవ రాజ్యసభసభ్యులు శ్రీ జి వి యల్ నరసింహారావుగార్ు శిష్టకరణప్రతినిధులకు హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావ అధ్యక్షతన జరిగిన ఈ శిష్టకరణ ఆత్మీయసమ్మేళనానికి రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలలనుండి సుమారు 300 మంది ప్రతినిధులు హాజరయినారు. అఖిలభారత శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణాలు అందరూ ఐక్యతతో సంఘీభావంగా ఉంటూ ఓబిసి సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. తదుపరి ఆలిండియా శిష్టకరణసంఘం తరపున ముద్రించిన కొత్తసంవత్సరం కేలండరు డా. కె లక్ష్మణ్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధజిల్లాసంఘాలనాయకులు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు, శ్రీ ప్రభాకరదాసు, శ్రీ ఆర్ వి యన్ శర్మ, శ్రీ బలివాడ హరిబాబు శ్రీయం పి గౌరీశ్వరరావు, శ్రీ రేగ సురేష్ పాల్గొన్నారు. శ్రీ బద్రిమహంతి వెంకటరావు, శ్రీ డబ్బీరు వెంకటరావు(వేపగుంట), శ్రీ అక్కుమహంతి రాజా, శ్రీ బలివాడసత్యారావు, శ్రీ డబ్బీరు గోవిందరావు, శ్రీ సదాశివుని కృష్ణ, శ్రీ బెహర రామచంద్రరావు, శ్రీమతి కూరాడపావని, శ్రీ శాలివాహన, శ్రీ సన్ మూర్తి, శ్రీ సదాశివుని శ్రీనివాసరావు, శ్రీ కూర్మారావు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, శ్రీ కుప్పిలి సురేష్, శ్రీ వెల్లంకి ప్రసాదరావు, శ్రీ సాలూరు మోహనరావు, శ్రీ డి కృష్ణ, శ్రీ శాలివాహన, శ్రీ డబ్బీరు శ్రీకాంత్, శ్రీ కూర్మారావు, శ్రీ బాసూరు శ్రీనివాసరావు, డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ పొట్నూరు మూర్తిపట్నాయక్, శ్రీ బానంగి తిరుపతిరావు, శ్రీ పొట్నూరు ఫణీంద్ర మరియు ప్రముఖ సంఘసేవకురాలు శ్రీమతి కీర్తిపట్నాయక్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. డబ్బీరు గోవిందరావుగారు డా. కె లక్ష్మణ్ గారిపై రాసి చదివిన పద్యకవిత ఆహూతులందరిని ఆకట్టుకుంది. ముగ్గుల్ని చేసింది. విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం కీలక బాధ్యత వహించిన ఈ కార్యక్రమానికి అన్ని ప్రాంతీయ శిష్టకరణసంఘాల ప్రతినిధులు... కంచరపాలెం శిష్టకరణ సంఘం, సీతమ్మదారశిష్టకరణసంఘం, గాజువాక శిష్టకరణ సంఘం, పెందుర్తి శిష్టకరణ సంఘం, అగనంపూడి శిష్టకరణ సంఘం, అల్లిపురం శిష్టకరణ సంఘం, చంద్రానగర్ శిష్టకరణ సంఘం,... అక్కయ్యపాలెం శిష్టకరణ సంఘం తో పాటు వివద పార్టీల కీలక నేతలు.. శిష్టకరణ ప్రముఖులు పాల్గొన్నారు... విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం, టౌన్ శిష్టకరణ సంఘం గరివిడి శిష్టకరణ సంఘం, నెల్లిమర్ల శిష్టకరణ సంఘం, గజపతి నగరం శిష్టకరణ సంఘం తో పాటు వివిధ పార్టీల నేతలు... ప్రముఖులు పాల్గొన్నారు... శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం, టౌన్ శిష్టకరణ సంఘం, నరసన్నపేట శిష్టకరణ సంఘం తో జిల్లాలో ఉండే ప్రముఖులు... పాల్గొన్నారు.. మచిలీపట్నం శిష్టకరణ సంఘం తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొని శిష్టకరణాల సత్తా చూపించారు. ముఖ్యఅతిథి గౌరవ రాజ్యసభసభ్యులు డా. కె. లక్ష్మణ్ గారిచే ప్రముఖ శిష్టకరణ నాయకులకు జీవనసాఫల్య పురస్కారప్రదానం మెమెంటోలను అందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఏర్పాటులో కీలక బాధ్యత వహించి, ముందే నిర్ణయించబడిన వ్యక్తిగత పనులవలన ఆ రోజుకి హాజరు కాలేకపోయినా మీటింగు విజయవంతమవాలని కోరుకున్న ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రథమఉపాధ్యక్షులు, బిజేపి ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి అయిన విజయవాడ వాస్తవ్యులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు. వీరికి అభినందనలు.

ఇంతటి చక్కని కార్యక్రమం అతి తక్కువ సమయంలో ఏర్పాటుచేసి, జయప్రదంచేసినందుకు నిర్వాహకులకు, మాంసాహార విందును ఏర్పాటుచేసిన వదాన్యులకు, ఎక్కువసంఖ్యలో హాజరయి జయప్రదంచేసిన శిష్టకరణ సంఘనాయకులకు, సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాము.











## శ్రీమతి కీర్తి పట్నాయక్ కు శిష్టకరణాల సన్మానం

విజయనగరం జిల్లా గంట్యాడ మండలం, తామరాపల్లి, గజపతినగరంకి చెందిన శిష్టకరణ కుల పెద్దలు, శ్రీ మాణాపురం, రమేష్ గారు, మాణాపురం, మురళీమోహన్ గారు, మాణాపురం, శ్రీనివాస్ గారు, మాణాపురం, గాంధీగారు, బగ్గం, జోగారావు గారు, ఎమ్, గాంధీ గారు కీర్తిపట్నాయక్, శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ సంస్థ అధినేత. ను సన్మానించారు. , శిష్టకరణ ఆడబిడ్డగా పేద, బలహీన, బడుగు వర్గాల ప్రజలకు వారి తండ్రిగారు కీ:శే డాక్టర్: కుప్పిలి, త్రినాధరావు పట్నాయక్ గారు పేరు మీద నేను గత 21 సంవత్సరాలుగా నడుపుతున్న శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ ట్రస్టు పేరు మీద నిర్విరామంగా అలుపెరగని కెరటంలా సేవలందిస్తున్న కారణంగా మురళీనగర్ బ్యాంకు కోలనిలో వున్న వారి గృహం కి వచ్చి ఆంగ్ల నూతన సంవత్సర, మరియు, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.



## ఎం.సీ.ఏ క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్

ఎంసీఏ క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ ను సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి మణిపాత్రుని భాగ్యలక్ష్మి చే ఘనంగా ప్రారంభించడమైనది. ఎంసీఏ క్రియేషన్స్ సంస్థ ఉపాధ్యక్షులు పాత్రుని రామకృష్ణ మాట్లాడుతూ మేము నిర్మించిన,. ఇతరులు నిర్మించిన షార్ట్ ఫిలిమ్స్, వివిధ ప్రోగ్రామ్స్, సాహిత్యం, డాన్స్ అండ్ మ్యూజిక్ కు చెందిన వీడియోస్ అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎం నాగేశ్వరావు గారు మాట్లాడుతూ ఈ ఛానల్ ని అందరూ లైక్ చేస్తూ సబ్స్క్రైబ్ చేయాలని కోరారు.




## సీతమ్మధార సంఘం 2024 డైరీ ఆవిష్కరణ

సిరిపురం జంక్షన్ టైకూన్ హోటల్ ఫంక్షన్ హల్ ల్లో తేది 30. 12. 23న సీతమ్మదార శిష్టకరణ సంఘం వారి నూతన సంవత్సర డైరీని సంఘం కార్యవర్గ సభ్యులు సమక్షంలో ముఖ్య అతిధులుగా వచ్చిన శ్రీ అల్లెన రమేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం కోశాధికారి శ్రీ బద్రిమహంతి వెంకట్రావు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు, జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ ప్రభాకర్ దాస్ సీతమ్మధార శిష్టకరణ సంఘం అధ్యక్షతన మరియు... శిష్టకరణ బంధు ప్రముఖుల సమక్షంలో... నూతన సంవత్సర 2024 డైరీ... ఆవిష్కరించారు. శిష్టకరణాలకి పూర్తి సమాచారంతో రూపొందించిన ఈ డైరీలు ప్రతీ ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడతాయి.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## రాజకీయ సేవలో శిష్టకరణములు



1 ) టీడీపీ జయహో బి సి సదస్సు లో గాజువాక సభ్యులు - మంగళగిరి తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగన జయహో బి. సి. సదస్సు సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బి. సి. ప్రచార వాహనాలు అప్పగింత కార్యక్రమం లో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా తెలుగుదేశం శిష్ట కరణ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కువముహంతి రాజ, విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బలివాడ సత్యారావు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం శిష్ట కరణ సాధికారిక సమితి కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాస్, రాష్ట్ర శిష్ట కరణ సాధికారక సమితి మెంబెర్ బాసంగితిరుపతి రావు, శిష్ట కరణ కుల పెద్దలు నాగుమంత్రి వెంకటేశ్వరరావు, క. కవిత, మహేంద్ర పట్నాయక్ తదితరులు చంద్రబాబు నాయుడుని కలసి రాష్ట్రంలో శిష్టకరణ కులస్తుల కష్టానష్టాలను, ఓబీసీ అవసరాన్ని విన్నవిస్తూ ఒక వినతి పత్రంఅందచేయడం జరిగింది



2. బి.జె.పి వారి సంక్రాంతి సంబరాల సందర్భంగా కలిసిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీమతి కూరాడ పావని, శేఖరమంత్రి ప్రభాకర్, శేఖరమంత్రి రామమోహనరావు, మంత్రి శాలివాహన.



3. యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా ఎంపీ అభ్యర్థిగా నియమితులైన శ్రీమతి బొత్సా ఝాన్సీ గారికి హార్దిక శుభాకాంక్షలు అందచేసిన శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్(M. A) విశాఖ జిల్లా మహిళా విభాగం నాయకురాల యస్ ఆర్ సి పి



4. బిజెపి పార్టీ ఆదేశిస్తే బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తాను:- భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో మన నిత్య శ్రామికుడు నిరం44తరం ప్రజా సేవలోనే తన కార్యాచరణ చేస్తూ బిజెపి పార్టీ అధినాయకత్వం ఆశీస్సులు శ్రీ పి. వి. ప్రసాదరావు పట్నాయక్ భీమిలి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల బయోడేటా వివరాలను పార్టీ పెద్దలు అడగగా తన బయోడేటా సమర్పించి ముందు వరుసలో ఉంటానని శ్రీ పి. వి. వి. ప్రసాదరావు పట్నాయక్ దీమ వ్యక్తం చేశారు. బిజేపి పార్టీ లో పి. వి. వి. ప్రసాదరావు పట్నాయక్ మండల పార్టీ అధ్యక్షులు నుంచి, కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ గా, ప్రస్తుతం విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీకి సేవలందిస్తున్నారు. శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్టు ద్వారా తమ సొంత నిధులతో భీమిలి నియోజకవర్గం లో రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, భీమిలి నియోజకవర్గం లో అనేక స్కూలుకు బుక్స్ స్టేషనరీ పంపిణీ, నిరుపేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, తమ సొంత నిధులతో, భీమిలి నియోజక వర్గంలో నేటికీ 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. భీమిలి నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలతో అనుబంధం ఉంది.



5) 19.01.2024 నరసన్నపేట నియోజక వర్గం నరసన్నపేట మండలం పారశెల్లి _ రెల్లివలస గ్రామంలో నరసన్నపేట నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ బగ్గు రమణమూర్తి గారి ఆధ్వర్యంలో వైసీపీ సర్పంచ్ అయిన శ్రీ డబ్బరు కిరణ్ చంద్ పట్టాయిక్ ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



6) ఇండస్ట్రియల్ ఏరియా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణబాబు బి.సి. బహిరంగ సభలో ప్రసంగించారు ఈ వేదికపై మన శిష్టకరణాల తరుపున తెలుగు దేశం విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సాధికారిక కమిటీ కన్వీనర్ బలివాడ సత్యారావు మరియు పశ్చిమ నియోజకవర్గ శిష్టకరణ సాధికారిక కమిటీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీమతి కవిత పట్నాయక్ గార్లు పాల్గోన్నారు



7) తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం, రాబోయే ఎన్నికలలో భారీ విజయానికి... అహర్నిశలూ కష్టపడుతున్న రాష్ట్ర సాధికార కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ అక్కుమహంతి రాజా వెంట వారికి తోడుగా ఆయన వెంట తిరుగుతున్న అనేక మంది మన కుల పెద్దలు , తెలుగుదేశం పార్టీ అభిమానులు లో గాజువాక సంఘం నుండి పెద్దలు , 75 సంవత్సరాలు వయస్సులో కూడా పార్టీమీద గల ప్రేమతో ప్రచారానికి తిరుగుతున్న శ్రీ పొట్నూరు.ఫణీంద్ర గారికి జయహో బీసీ కార్యక్రమంలో విశాఖపట్నం పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ గణబాబు గారు , శ్రీ భరత్ గారు , శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు గారు , శ్రీమతి చంద్రమహంతి. కవిత పట్నాయక్ గారు ఇంకా అనేకమంది పార్టీ నాయకులు , కులపెద్దలు మధ్య ఘనంగా దుశ్శాలువతో సన్మానించిచ్చారు.



8) ఎన్నికల సమరానికి సిద్ధం*గౌరవనీయులు సీఎం శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలిపి రాబోయే 2024 జరిగే ఎన్నికలకు విజయ డంకా మ్రోగించిన శిష్టకరణం కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి అనూష పట్నాయక్,



9) శ్రీకాకుళం పార్లమెంట్ సెగ్మెంట్ నరసన్నపేట శాసన సభ నియోజకవర్గంలో బాబు ష్యూరిటి.... భవిష్యత్ గ్యారెంటీ.... మ్యానిఫెస్టో ప్రచారంలో శిష్టకరణ కుల బంధువులను ఇంటింటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి తెలుగుదేశం రాష్ట్ర అభివృద్ధికి అవసరం అనే నినాదంతో..... తేది.28/01/2024 న ఉదయం 9 గంటలు నుంచి 2 గంటలవరకు నరసన్నపేట తలసముద్రం అంపలాం స్థానిక బి.సి కులాలైన శిష్టకరణకుటుంబాలు అందరితో కలిసి ప్రభుత్వ ఏక పక్ష నిర్ణయాలకు వ్యతిరేఖంగా.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ అక్కుమహాంతి రాజా రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సదాశివుని రాంబాబు విశాఖపట్నం పార్లమెంటు కన్వీనర్ బలివాడ సత్యారావు గార్లు ఆధ్వర్యంలో స్థానిక తెలుగు దేశం నాయకులు బగ్గు రమణమూర్తి కలిసి శిష్టకరణం తెలుగు దేశం అమలు జరిపే కరపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో డబ్బీరు రఘు బలివాడ కృష్ణారావు కుప్పిలి వెంకటరమణ చంద్రమహంతి రమేష్ చంద్రమహంతి గోవింద u.కృష్ణమోహన్ రమణ చౌదరి శ్రీను కృష్ణ పట్నాయక్ ఇతర పెద్దల సారథ్యంలో ....శిష్టకరణ తెలుగుదేశం నాయకులతో కలిసి బంధువులకు..... రాష్టానికి చంద్రబాబు అవసరం ఉందని,వారు మరల సీఎం కావాలని ....తెలుపుత పాదయాత్ర కొనసాగించడం జరిగింది... అదేవిధంగా ఈ నియోజకవర్గంలోని మన కుటుంబ సభ్యులు రకాల సమస్యలు దృష్టికి తీసుకురాగా స్థానిక నాయకులకు తెలియచేయడం జరిగింది....

### ప్రత్యేక సంచిక విడుదల ఆహ్వానం



గత నాలుగేళ్లుగా శిష్టకరణం యువత మరియు శిష్టకరణం ఫౌండేషన్ చేసిన మరియు నిరంతరం చేస్తున్న కార్యక్రమాల సమాహారం గా ప్రత్యేక సంచికను విడుదల చేస్తుంది. ఈ కార్యక్రమం అతిరథ మహారథుల సమక్షంలో ఈ నెల నాలుగో తేదీ ఆదివారం, విశాఖపట్నం కాంప్లెక్స్ దగ్గర్లో ఉన్న ఒక ఫంక్షన్ హాల్ లో జరుపబడుతుంది. కావున మీ యావన్మంది విచ్చేసి మా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి, మేము ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించవలసిందిగా కోరుకుంటున్నాము. ఇట్లు మీ మానాపురం సురేష్ కుమార్, వేణుం వీరబాబు, మరడాము రవికాంత్, రఘుపాత్రుని రమేష్, కరకవలస శ్రీదేవి, శేఖరమంత్రి శ్రీనివాసరావు, బెహర రాజేష్ కుమార్, ఉరిటి సిద్ధార్థ పట్నాయక్, నౌపడ నర్సింగ్, డబ్బిరు వసంత లక్ష్మి, డబ్బిరు గాయత్రి మరియు కుటుంబ సభ్యులు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## సంక్రాంతి సంబరాల లో శ్రీమతి కూరాడపావని

విశాఖపట్నంలో భారీఎత్తున జరుగుతున్న సంక్రాంతిసంబరాలలో మన శిష్టకరణం నాయకురాలు, బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర స్పెషల్ ఇన్వైటీ అయిన శ్రీమతి కూరాడపావని చురుకుగా అవిశ్రాంతంగా ఏర్పాట్ల నిర్వహణలో పాల్గొంటున్నారు. 10-1-2024 నాటినుండి 12-1-2024 ప్రారంభోత్సవపూజ ముగ్గులపోటీనిర్వహణ, గ్రామీణవండగ వాతావరణం స్టాల్స్, గంగిరెద్దులవారి ఆటాపాటా, మహిళల కోలాటం డాన్సులు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు ఆధ్వర్యంలో నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్ట్స్ ఫోరమ్ వారి సంక్రాంతివండగ మీద వివిధకార్టూనిస్టులు వేసిన కార్టూన్ల ప్రదర్శన స్టాల్ ఏర్పాటు, పులిహోర దధ్యోజనం ఏర్పాట్ల నిర్వహణ లాంటి పనులలో తలమునకలయి ఉండడం ఆమె నిబద్ధతకు తార్కాణం. ప్రాంగణంలో శ్రీ మంత్రి శాలివాహన, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, శ్రీ శేఖరమంత్రి రామమోహనరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు తదితరులను కలిసి ఏర్పాట్లగురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆమెకు అభినందనలు.



## విజయనగరం సంఘం నూతన సంవత్సర అభినందన కలయిక

విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం ఆధ్వర్యంలోబృందావనం అపార్ట్మెంట్స్I లో శిష్ట కరణ కుల బంధువుల నూతన సంవత్సర అభినందన కలయిక ఘనముగా జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఎంపీ గౌరీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శిష్ట కరణలు అందరు ఒకే మాట మీద ఉండి మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ఐక్యత ను చాటి చెప్పే విధంగా ఉండాలన్నారు. ముందుగా ఇటీవల నిర్వహించిన వివాహ పరిచయ వేదిక పుస్తకమును, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, నూతన సంవత్సరము సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ బంధువులు అందరికి 2023 విడికోలు పలుకుతూ 2024 సంవత్సరం స్వాగతం పలుకుతూ అందరికి నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యగా ప్రతి కుటుంబం అభివృద్ధి చేందాలి అని కోరుకుంటూ ఈ 2024 సంవ్సరములో మన అందరి కళ ఓబీసీ సద్దిదాం అని కోరుకుంటూ అందరు పెద్ద ఎత్తున శిష్ట కారణాల ఐక్యత వర్ధిల్లాలి, సాధిద్దం సాధిద్దం ఓ బి సి సాధిద్దం అని స్లొగొనలు పలికారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిష్ట కరణ సంఘం ఉపాధ్యక్షులు బగ్గాం సుధాకర్ పట్నాయక్, జిల్లా శిష్ట కరణ సంఘం కోశాధికారి వండ్రాంగి వెంకటేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ5 ఉరిటి శశి భూషణ రావు, ఉపాధ్యక్షులు ఎల్. ప్రభాత్ కుమార్, ఏ. టీ. వరప్రసాద్, జోగారావు, పరమేశ్వర రావు, గోవింద సుధాకర్, జాయింట్ సెక్రటరీ కె. సంగీతా, పట్టణ శిష్ట కరణ సంఘం అధ్యక్షులు కె. సంజీవరావు, కార్యదర్శి త్యాడ ప్రసాద్, కోశాధికారి బలివాడ వెంకటరమణ, ఆల్ ఇండియా శిష్ట కరణ సంఘం ఉపాధ్యక్షులు ఆరిక తోట తిరుపతిరావు, మురహరి రావు విశ్వేశ్వరరావు, బలివాడ ధనుంజయ రావు, త్రినాథ ప్రసాద్, ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎన్. దూళికేశ్వరరావు, మరియు గరివిడి, చీపురుపల్లి, నెల్లిమర్ల, బొబ్బిలి, గంట్యాడ మండలాల కార్యవర్గ సభ్యులు మరియు కుల బంధువులు పాల్గొన్నారు.



## కపిలేశ్వరానంద గిరి మహరాజ్ సంతాపసభ

శ్రీ యు. సుందరనారాయణరావు గారి సంతాపసభ శ్రీకాకుళం పట్నంలోని ప్రైవేటు వసతిగృహంలో ఈ 18-1-2024 నాడు 11గం. లకు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఆధ్యక్షతన జరిగినది. 17-5-1966 న రాయపూర్ లో జన్మించిన నారాయణరావు లోకకళ్యాణార్ధం స్వామీజీగా మారి ఋషీకేశ్, హరిద్వార్ క్షేత్రాలలో యోగముద్రలో కొంతకాలముండి ఈమధ్యనే ఇచ్చాపురం మండలం డొంకూరు గ్రామంనుండి నెల్లూరు జిల్లా తడ వరకు సనాతన ధర్మ పరిరక్షణకొఱకు పాదయాత్ర నిర్వహిస్తూ, పల్లెల్లోని గ్రామదేవతల విశిష్టతలను గురించి పుస్తకాన్ని ప్రచురించారు. ఉత్తరాంధ్ర లో పర్యటించి తోటూరు, శ్రీకాకుళం, గనగళ్ళపేట లలో శాస్త్రోక్తంగా వినాయకహోమాలు నిర్వహించారు. మా భగళాముఖి సిద్ధిపేట అత్ బరో గ్రామంలో నారాయణరావుగారు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 1-1-2024 నాడు పరమపదించారు. వీరి పవిత్రాత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసంతాపాన్ని శిష్టకరణసంఘం తెలియజేసింది.




## స్వామి వివేకానందా జయంతి వేడుకలు



12-1-2024 నాడు శ్రీకాకుళం పట్టణంలోని ఆదిత్యవాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందా జయంతి వేడుకలు స్థానిక వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు, డా. బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ గారు తదితరులు పాల్గొన్నారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించిన "అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్"

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక కామాక్షి నగర్, అయ్యన్నపేట వద్దనున్న నడక మైదానంలో (కొత్త వాకింగ్ ట్రాక్) క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సమాజంలో ఎంతో నిస్వార్ధంగా సేవచేస్తున్న యువతీ యువకులైన మదర్ థెరీసా ప్రజాసేవా సంఘం& బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకధ్యక్షుడు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ను ఇతరులు ని ఆరికతోట తిరుపతిరావు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ లచే సత్కరించటం జరిగింది.






# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## జీవీయల్ సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో విశాఖపట్నం సంఘం

జీవీయల్ సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ సారధ్యంలో ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు ◌ సహా విశాఖపట్నం జిల్లా శిష్టకరణం అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల బృందం జీవీయల్ గారి సంక్రాంతి సంబరాల్లో సందడి చేసింది. సంబరాలలో కలియతిరుగుతూ అక్కడికి విచ్చేసిన బంధువులను పలుకరించుకుంటూ ప్రతి స్టాల్ నూ సందర్శించింది శ్రీ సదాశివుని లక్ష్మణరావు (లాల్) కార్టూన్ స్టాల్ లో అబ్బుర పరిచే కార్టూన్లను ఎంజాయ్ చేస్తూ కడుపుబ్బ నవ్వుకున్నారు. అలాగే మిగిలిన స్టాళ్ళలో తక్కువధరకే లభించే వస్త్రాలు తదితర వస్తువులు ఆకట్టుకున్నాయి. ఇంత బృహత్తర కార్యక్రమం ఏర్పాటు చేసిన జీవీయల్ గారిని అభినందిస్తూ విశాఖపట్నం జిల్లా శిష్టకరణ ప్రజానీకం తరపున సంపూర్ణ సంఘీభావం తెలియజేసింది. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా జీవీయల్ గారిని ఆభివర్ణిస్తూ వారి విలువైన కాలంతోపాటు వారి సేవలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం కు అవసరమని ప్రజలు గుర్తించారని కార్యవర్గం అభిప్రాయ పడింది. కార్యవర్గ బృందంలో సర్వశ్రీ తుంబలి ప్రసాదరావు బలివాడ గోపీనాధ్ పావని మూర్తి పట్నాయిక్ డా. సురేష్ లంబోదర రావు భాసూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శిష్టకరణాలు అభివృద్దే తమ లక్ష్యం – అనిల్ కుమార్

శిష్టకరణాలు అభివృద్దే తమ లక్ష్యమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డు పరిధి పీఎం పాలెం లో గల శిష్టకరణాల సేవా సంఘం కార్యాలయంలో శనివారం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర శిష్టకరణాల సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కె మహంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి హాజరయ్యారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూష పట్నాయక్ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న కుల జనగణన కార్యక్రమంనికి సంబంధించి, అధికారులు సంప్రదించినప్పుడు కులం స్పష్టంగా శిష్టకరణం అని మరియు బీసీ-డి కి చెందిన వారిమని తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఆధార్ కార్డ్ వివరములు వెబ్సైట్ లో పొంది పరిచిన వెంటనే కులము శిష్టకరణం అని ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా అలా లేనియెడల గ్రామ సచివాలయం సిబ్బందిని గాని లేదా వాలంటరీని గాని సంప్రదించి సరి చేసుకోవాలని కోరారు. అలాగే సందేహాలు కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి ని సంప్రదించవలసిందిగా కోరారు. అనంతరం పలువురు ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, మహిళా అధ్యక్షురాలు డబ్బిరు ప్రశాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయతి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు శేఖర్ మహంతి శ్రీనివాస్, ఎన్. ఎన్. రావు, మండువకురిటి లక్ష్మీ, విశాఖపట్నం జిల్లా నాయకులైన గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి మంత్రి మూర్తి, కోశాధికారి దదిరావు హరినాథ్ మరియు పీఎం పాలెం శిష్టకరణాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం పాలెం, శ్రీహెల్స్ ఆల్ సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ



మహా విశాఖ 5 వ వార్డు పరిధిమారికవలస రాజీవ్ గృహకల్ప లో గల వైట్‌బిల్డింగ్స్ లో ఉన్న క్రీస్తు చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలుఅనంతరం శుక్రవారం పీఎం పాలెం శిష్టకరణాల'సేవా సంఘం, శ్రీహెల్స్ ఆల్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణ లో చర్చ్ పాస్టర్ గంటా రవిపాల్స్ సంఘం అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్‌కుమార్, సంఘాల సభ్యులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తమ క్రసంఘం తరుపున చేస్తున్న సేవ కార్యక్రమాలు ఈ ఛి 2కే. =| గ్కేలండర్లో _పొందిపరిచామని తెలిపారు. రమ్య, సహాయక కార్యదర్శి పై సంతోష్ కుమార్, జి కుష్బూ, కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి, కోశాధికారి పాడి గొడవ గౌరీ, నమ్మి సంతోషి, సత్య పార్వతి, తేజస్విని, చర్చ్‌కనకమహాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు లయన్ డొంకాడ వసంత, మేరీ _ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్దులు బాధ్యతలను మరింత పెంచుతాయి





అవార్డులు బాధ్యతలను పెంచుతాయని, ఇదే స్పూర్తితో మరింత ముందుకు సాగాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సేవల ద్వారా గుర్తింపు లభిస్తుందని, అసోసియేషన్ ద్వారా చేస్తున్న సేవలు విశేషనీయమని, ఈ సేవలనుమరింత విస్తృతం చేసేందుకు తన వంతు పూర్తి సహాకారం అందిస్తామన్నారు. రాష్ట్రసోషల్ మీడియా ఛైర్మన్ సన్ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో వివిధ అసోసియేషన్లకు కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆదర్శనీయమని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు.

అందరి సహాకారంతో వెటరన్ సేవా అవార్డు లభించిందని మాజీ సైనికుడు, అవార్డు గ్రహిత పీవీవీఎన్ మూర్తి పేర్కొన్నారు. అనంతరం అవార్డు గ్రహిత మూర్తిని సత్మరించి జ్ఞాపికను అందజేశారు. కార్యదర్శి శ్రీ డి. సత్యారావు మాట్లాడుతూ అవార్డు రావటం మంచి విషయమని, ఇదే స్పూర్తితో మరిన్ని అవార్డులు సాధించాలన్నారు. కార్యక్రమంలో పీవీఎస్ఎన్ గోపాల్, జిల్లా కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహామూర్తి, ప్రతినిధులు సర్వ శ్రీ డి.గురునాధరావు, కె రవీంద్ర, కెఎస్ఆర్ పట్నాయక్, బీవీఎన్ కృష్ణ, బాబు పట్నాయక్, కిషోర్, ప్రసాద్, ఆర్ఎల్స్యా శ్రీను, ప్రసాదరావు, శంకర్, కళ్యాణి, వరలక్ష్మి, చరణ్ పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

## నాగపూర్ సమావేశం – హల్దీ కుంకుమ





క్రమానుగత కమ్యూనిటీ కార్యక్రమాలు ఒకరికొకరు ఏకం కావడానికి ఈ రోజు ఎంతైనా అవసరం. కుటుంబాలు వ్యక్తిగతంగా కలుసుకుని పరస్పర సంబంధాలను పెంపొందించుకుని మన సంస్కృతిని పెంపొందించుకోవాలి. అధ్యక్షులు శ్రీ డి. కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఎస్.కె.ఎ/ఎన్.జి.పి తమ సంఘాన్ని ప్రోత్సహించడానికి తక్కువ వ్యవధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా అవిశ్రాంతంగా సేవలందిస్తోందని కొనియాడారు. వారి కార్యకలాపాలను స్ఫూర్తిగా తీసుకుని మన రాష్ట్రాల్లో కూడా ఎప్పటికప్పుడు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. ఎస్.కే.ఏ/ఎన్.జీ.పీ కి అభినందనలు.

28.01.2024 న జరుపుకున్న "హల్దీ కుంకుమ కార్యక్రమం" గొప్ప విజయం సాధించింది.




అధ్యక్షులు శ్రీ డి. కృష్ణకుమార్, కార్యదర్శి రమేష్ పట్నాయక్, గౌరవ అతిథి శ్రీమతి బలివాడ సుజాత ప్రసంగించారు. శ్రీ పి.శ్రీనివాస్ యాంకరింగ్ చేశారు. శ్రీ వి.ఎం.ఎం.రావు, శ్రీ ఉదయ్ పట్నాయక్ తదితరుల చేతులమీదుగా బాలాజీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జర్మనీకి చెందిన శ్రీమతి అదితి, శ్రీ ఆదిత్య (నాగపూర్ రమేష్ పట్నాయక్ కుమారుడు) దంపతులకు సన్మానం జరిగింది.

మధ్యాహ్న భోజనం, హై టీ ఏర్పాటు చేశారు. కుటుంబాలు వివిధ కార్యకలాపాలను ఆస్వాదించాయి.. బెలూన్ నృత్యాన్ని పురుషులు ఆస్వాదించగా, మహిళలు కొబ్బరికాయ కొట్టి మ్యూజికల్ కుర్చీలను ఆస్వాదించారు. శ్రీమతి బలివాడ సుజాత గారు ప్రత్యేకంగా లేడీస్ కోసం మరో కార్యక్రమాన్ని నిర్వహించారు. క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది, ఇందులో 27 మంది సభ్యులు పాల్గొన్నారు, సగటు స్కోరు 6.7 మరియు సగటు సమయం 7.51 నిమిషాలు. శ్రీనివాస్ రఘుపతి 17.5, ఆర్ హిమాన్షు 15, పి.శ్రీనివాస్ రావు పట్నాయక్ 12.5, బలివాడ సాయి రోహిత్ 10, బి.సుజాత 9.5, లత 9.5, ఆర్.జాన్వీ 9 మార్కులు సాధించారు.

మొత్తమ్మీద ఆర్గనైజింగ్ కమిటీ అద్భుతమైన కార్యక్రమాన్ని, రుచికరమైన భోజనాన్ని, అందరిలో ఏకత్వ స్ఫూర్తితో కలయికను ఏర్పాటు చేసింది.












## రాయపూర్ మండల్ చే సమారోహ్

చత్తీస్గడ్ శిస్తకరణ సంఘం, రాయపూర్, అధ్యక్షులు శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ గారి ఆధ్వర్యంలో శ్రీరామ మందిర్ ప్రాణప్రతిష్ఠ ఉత్సవ్ సమారోహ్ జరిగింది.

రాయ్పూర్ మండల్ ట్రైన్ మేనేజర్ పరివార్ ఆధ్వర్యంలో బీఎంవై, చరోడాలోని హెచ్ క్యాబిన్ శివ మందిర్లో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.






# కలం స్నేహితులు

## సాహితీ సేవ లో శిష్టకరణాలు – జనవరి 2024

1. గోదావరి కవితా లాహిరిలో పాల్గొన్న శరత్కవి డబ్బీరు, "నౌకాయాత్రలో కవన సౌందర్యం" శీర్షికన కవితాగానం చేసినందుకు 50 మంది కవుల హర్షధ్వానాల మధ్య "సేవ" అధిపతి శ్రీ కంచర్ల సుబ్బానాయుడుగారు, టాగ్ లైన్ కింగ్ శ్రీ ఆలపాటి వారిచే ఘన సన్మానం.



2. వేని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీ కుదమ తిరుమలరావు, మరో అరుదైన గౌరవం పొందారు. విద్యా, సామాజిక, సాహిత్య, కళా, సేవారంగాల్లో నిరంతరకృషి చేస్తున్నందుకు ఆయనను ప్రశంసిస్తూ, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ (పాతపట్నం) అభినందన పురస్కార ప్రదానం చేసింది.



3. 5-1-2024 నాడు విశాఖపట్నం, కళాభారతిలో అజో-విభో-కందాళం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభలో ప్రధాన వక్తగా హాజరై ప్రసంగిస్తున్న మన శిష్టకరణం కవి, సాహితీవేత్త పార్వతీపురం వాస్తవ్యులయిన శ్రీ పక్కి రవీంద్రనాథ్.



4. శ్రీమతి కీర్తి పట్నాయక్ కు అయోధ్య రామయ్య మీద రాసిన కవితకు మహతి సాహితీ వారు ఇచ్చిన ప్రశంసా పత్రం.



5. గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజా కవి వేమన జయంతోత్సవం నర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వేమన ప్రజా కవి అని, ప్రజలలో నైతిక విలువలు పెంపొందించుటకుతెలుగు భాషలో మంచి పద్యాలను అందించారనిఅన్నారు. తెలుగు సమాజాన్ని ఆట వెలది పద్యాలతో తట్టి లేపి చైతన్యవంతం చేసిన ప్రజాకవి అని, తెలుగు సాహిత్య సామాజిక చరిత్రలో వేమన పురుషుడని అన్నారు. మానవీయసమాజం రూపొందే దాకా వేమన పద్యాలు నిలిచేఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా మేడిపండు చూడు మేలిమై ఉండును, చిక్కిఉన్నవేళ, నీటిలోన వ్రాత, ఉప్పు కప్పురంబు, నీళ్లలోన మీను, అణువు గాని చోట, చెప్పులోనరాయి ఆత్మశుద్ధిలని, వేమనపద్యాలను విద్యార్థులతో చదివి వినిపించారు.



6. ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు కళారత్న పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామామృత కవితోత్సవంనకు కవితలను ఆహ్వానించగా తిరుమలరావు పంపిన కవితకు తిరుమలరావుకు శ్రీరామామృత ప్రశంసాపత్రం.



7. ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖలో పార్లమెంటు సభ్యుడు శ్రీ జి.వి.యల్ నరసింహారావు గారు నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో 15-1-2024న సంక్రాంతి నాడు కవి సత్కారం స్వీకరిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్. మమందిరం అను కవితకు ఈ ప్రశంసాపత్రం లభించింది.



8. హైదరాబాదుకు చెందిన తెలుగువెలుగు సాహిత్యజాతీయవేదిక వారు అంతర్జాలమాధ్యమంలో నిర్వహించిన అనుమానం-అవమానం-అభిమానం-అనమానం అంశంపై కవిసమ్మేళనంలో పాల్గొని విజేతలుగా నిలిచిన కవుల లో మన శిష్టకరణ కవులు:

1) డా. డబ్బీరు శ్రీకాంత్

2) డా. పి సింహాచలం (లయన్ శివాజీ పట్నాయక్ )

3) శ్రీ ఉదండ్రావు రమణబాబు'











4) శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు (రామతాత)

5) విష్ణుమహంతి తారక రామ మోహనరావు, భద్రాచలం

6) శ్రీ టి.పి.ఆర్ పట్నాయక్

7) డాక్టర్ భోగిల ఉమామహేశ్వరరావు

8) శ్రీ బలివాడ వేణుగోపాలరావు, హైదరాబాద్

9) అరసాడ సూర్య నారాయణరావు

వీరికి అభినందనలు తెలియజేద్దాం. నిర్వాహకులబృందంలో సభ్యులు శ్రీ పక్కి మూర్తిగారు, శ్రీ మోటూరి నారాయణరావుగారు తదితరులకు ధన్యవాదాలు తెలియజేద్దాం.

*సేకరణ -జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# కలం స్నేహితులు

## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2023 డిసెంబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*










## అంతర్జాతీయ తెలుగు మహాసభలలో శిష్టకరణ కవులు

5-1-2024, 6-1-2024 మరియు 7-1-2024 తేదీలలో శ్రీ రాజరాజనరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలే నీరాజనంగా రాజమహేంద్రవరంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ఎందరో కవి పండితులు, 5 రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులే కాక, వేలసంఖ్యలో విద్యావేత్తలు, విద్యార్థులు హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో12 శిష్టకరణ కవులు పాల్గొన్నారు. మాకు అందిన వివరాల వరకు ఇక్కడ అంద చేయడం అయినది.







1. హైదరాబాదుకి చెందిన మన శిష్టకరణ ప్రముఖ కవి, సాహితీవేత్త శరత్కవి (డి.వి.ఆర్ మూర్తి) పాల్గొని "తెలుగు కవన భువనం" శీర్షికన వినిపించిన కవిత్వానికి ప్రశంసలు సన్మాన, సత్కారాలు అందుకోవడం జరిగింది

2. శిష్టకరణ ప్రముఖ కవి, సాహితీవేత్త, ప్రధానోపాధ్యాయుడు కోటబొమ్మాళి వాస్తవ్యులయిన డాక్టర్ డబ్బీరు గోవిందరావు గారు తెలుగుమహాసభలలో కవితాగానం చేసి మన్ననలు పొందారు.

3. అంతర్జాతీయ తెలుగు మహాసభల వేదికపై నారాయణ భట్టు వేదికపై ఆమదాలవలసకు చెందిన శిష్టకరణం ఉపాధ్యాయుడు, కవి రచయిత అయిన శ్రీ కుప్పిలి వెంకటరాజారావు "వెలిగించుమా దీపకళిక" అనే కవితను చదివి నిర్వాహకుల చేత సత్కారం, మెడల్, ప్రశంసా పత్రం కార్యక్రమం సమన్వయ కర్తరచయిత్రి కొల్లూరి పద్మజ గారిచేతులమీదుగా అందుకున్నారు.

4. ఎచ్చెర్ల మండలంలోని ముద్దాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మణిపాత్రుని నాగేశ్వరావు రెండవ అంతర్జాతీయ మహాసభలో తాను చదివిన తెలుగు తల్లిని కాపాడుదామని కవితకు ఒక బంగారు పతకం దక్కింది.

5. శ్రీయుతులు మోటూరి నారాయణరావు, భోగిల స్వాతి, కరకవలస వాసవి, సాలూరు సంతోషి, భోగిల ఉమామహేశ్వరరావు, రామతాత, శ్రీమతి మురహరిరావు ఉమాగాంధి. కూడా పాల్గొన్నారని తెలిసింది.





# వివాహ వేదిక



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సృజన |
| ఇంటిపేరు | వంగర |
| తండ్రి పేరు | వి.రమేష్ కుమార్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 15-Aug-1996 |
| నక్షత్రం | మఘ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | పావని |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | పి.ఉమామహేశ్వర్ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 24-Oct-2000 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి క్యాప్ జెమినీ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | విదేశీ మ్యాచ్ వద్దు, ఒక్కగానొక్క కొడుకు |

| | |
|---|---|
| పేరు | ప్రత్యూష |
| ఇంటిపేరు | బుసాయవలస |
| తండ్రి పేరు | బి.వి.ఎస్.సత్యనారాయణ |
| గోత్రం | మాండవ్య |
| పుట్టిన తేది | 15-Sep-1996 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి స్క్వాడ్ స్టాక్ సాఫ్ట్ వేర్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | విదేశీ మ్యాచ్ వద్దు, పాన్-ఇండియా, సాఫ్ట్వేర్ |



| | |
|---|---|
| పేరు | శ్రీ రామచంద్ర మూర్తి |
| ఇంటిపేరు | కొండలమహంతి |
| తండ్రి పేరు | కె.వెంకట రమణ మూర్తి |
| గోత్రం | నాగసిరి |
| పుట్టిన తేది | 24-Jan-1986 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఎర్నెస్ట్ అండ్ యంగ్ |
| పనిచేసే స్థలం | గుర్గావ్, [illegible]ల్లీ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | 87-93 జన్మం, పాన్-ఇండియా, కట్నం వద్దు |

| | |
|---|---|
| పేరు | విజయ్ రాకేష్ |
| ఇంటిపేరు | ముంగండ |
| తండ్రి పేరు | వి.వి.సత్యనారాయణ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 13-May-1995 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి నాగర్రో (జర్మనీ) |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ఉదయ్ కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | మాధవ మహంతి |
| తండ్రి పేరు | కృష్ణ చంద్ర |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 12-May-1997 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఫార్మా కంపెనీ మార్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | ఇంటర్ పైన, పాన్-ఇండియా; |

| | |
|---|---|
| పేరు | అశోక్ |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | స్వర్గీయ లవ కుమార్ |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 28-Nov-1988 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం టూర్స్ & ట్రావెల్స్; ప్రభుత్వ, సివిల్ కాంట్రాక్ట్ |
| పనిచేసే స్థలం | మహారాష్ట్ర |
| విద్యార్హత | BBM / BBA |
| ప్రాధాన్యత | 89-94 జన్మం, పాన్-ఇండియా; |

| | |
|---|---|
| పేరు | సునీల్ కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.శ్రీనివాస్ పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 3-Sep-1995 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి శ్రీచైతన్య ప్రాజెక్ట్స్ |
| పనిచేసే స్థలం | సుడెర్గ H [illegible] ఒరిస్సా |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా సివిల్ డిగ్రీ, పాన్-ఇండియా, |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## నటన లో అలరిస్తున్న ఉమాకవి

శ్రీకాకుళం జిల్లా గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాల లో ప్రధాన ఉపాద్యాయులు గా పనిచేస్తూ, సాహితీ చైతన్య కిరణాలు, భాల కదానిలయం అధ్యక్షుడుగా ఉంటూ, డా. భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి) 1000కి పైగా సామాజిక అంశాలపై, ప్రముఖుల చరిత్రల పై కవితలు కథలు రాస్తూ, పాత్యంశాలుగా ఉన్న రైతే రాజు, చదువుకోతమ్ముడా, అత్యావసరాలు, జానపదం, రెలా రెలా రే వంటి చిన్న స్కిట్ లు పాఠశాలలో విద్యార్థులతో వేస్తూ, శ్రీకాకుళం నగరంలో కిమ్మి సంతోష్ కి చెందిన శ్రీనివాసా నాట్య మండలి ఆధ్వర్యంలో మార్కేన్డేయుడు పౌరాణిక స్కిట్ లో శివుడి గా, మార్కున్డేయుడిగా నటనా చాతుర్యంతో ప్రదర్శించారు.

అదేవిధంగా నారదుడుగా, గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా మహాకవి గురజాడ గా, అబ్దుల్కలాం జయంతి సందర్భంగా అబ్దుల్కలామ్ గా, గాంధీ జయంతి సందర్భంగా గాంధీ వేషధారణలు విద్యార్థులతో పాటు వేస్తూ, విద్యార్థులను కూడా మేకప్ వేయించి గిడుగు, మొల్ల, జాన్సీ లక్ష్మీ బాయి, వేమన, గాంధీ, జవహర్లాల్ నెహ్రూగా, పండితుడుగా వేశారు. అయితే

గుమ్మలక్ష్మిపురం ఉన్నతపాఠశాలలో 9వ తరగతి చదువుతున్నప్పుడు డ్రాయింగ్ మాస్టర్ వెంకటరావు ప్రోత్సాహంతో లోహితాసులు గా ప్రారంభించి, క్రొత్తగూడ గ్రామంలో అమ్మవారి పండుగసందర్భంగా పల్లెటూరి పిల్లగా జానపద నృత్యం చేస్తూ ప్రదర్శించారు. గుమ్మలక్ష్మిపురం అమ్మవారిపండుగకి శ్రీరాముడుగా, అర్జునుడుగా నటనా ప్రదర్శనలిచ్చారు. అదేవిధంగా శంకరంబాడీ సుందరాచారిగా, మెజిషిన్ గా, అద్భుతమైన నటనను ప్రదర్శించారు.


















# ఆరోగ్యమస్తు

## రొమ్ము క్యాన్సరు మాసోత్సవాలు సందర్భంగా అవగాహన - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు



ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలను రొమ్ము కాన్సరు అవగాహన నెలగా పాటించబడుతుంది. మన దేశంలో మహిళలకు సోకే క్యాన్సర్లలో రొమ్ము కేన్సరు మొదటి స్థానము. ఈ క్యాన్సర్కు చికిత్స ఉన్నప్పటికీ భారతీయ మహిళలు మొహమాటంతోనో లేదా అవగాహన లోపంతోనో పరిస్థితులు చేయి దాటే వరకు వైద్యుని సంప్రదించటం లేకపోవడం వలన, పరిస్థితులు చేయి దాటి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక రొమ్ము క్యాన్సర్ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేసి సరైన అవగాహన చేసేందుకు అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా ఎంపిక చేశారు. దీని ముఖ్య ఉద్దేశం రొమ్ము క్యాన్సరు లక్షణాలు, నివారణ, చికిత్స, రోగ నిర్ధారణ మొదలగునవి. రొమ్ము క్యాన్సర్ అవగాహన యొక్క అంతర్జాతీయ చిహ్నము పింక్ రిబ్బన్.

ఈ రొమ్ము క్యాన్సర్ అవగాహన లో మరియు సమాజ సేవలో భాగంగా డి పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ - విశాఖ శాఖ సామాజిక ప్రజా వైద్యులు - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ అసలు ఈ కేన్సర్ అంటే ఏమిటి అనగా - ఈ రొమ్ము క్యాన్సర్ లో శరీరంలో కణజాలాలు బాగా పెరిగి ఒక గడ్డగా తయారై విపరీతమైన నొప్పి కలిగిస్తుంది. అలాగే ఆగకుండా పెరిగి ప్రమాదకరంగా మారి మరణమునకు దారితీయును. ప్రమాద కారకాలు ఏమనగా - ఇది కొంతమంది జన్యువులలో ఉంటుంది. ఒకవేళ కుటుంబంలో ఎవరికైనా ఈ రొమ్ము క్యాన్సర్ ఉంటే వారి కుటుంబ సభ్యుల మహిళలకు వచ్చే అవకాశం ఎక్కువ. వయసును బట్టి యువతులతో పోలిస్తే 40 సంవత్సరములు కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో ఇది ఎక్కువగా వచ్చును. పన్నెండు సంవత్సరముల కంటే ముందు రజస్వల అయిన లేదా 55 సంవత్సరముల తర్వాత నెలసరి వచ్చిన మహిళలకు, ఎన్నడు పిల్లలు లేని మహిళలకు ఈ రొమ్ము క్యాన్సర్ ప్రభావం ఎక్కువ. పెరిగిన బరువును శరీర బరువును బట్టి ఊబకాయము లేదా అధిక బరువు ఉన్న వ్యక్తులకు ఈ రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ, తినే ఆహారాన్ని బట్టి కూడా ఆహారంలో కొవ్వు ఎక్కువ ఉంటే ఇది కణితి పెరుగుటకు ఇంధనంగా ఉండే ఈస్ట్రోజన్ హార్మోను ప్రేరేపించెను. పొగాకు మద్యపానం ధూమపానం చేసేవారిలో ఈ రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ...

. లక్షణములు ఏమనగా - రొమ్ములు నొప్పిగా ఉండడం, రొమ్ము చర్మం ఎర్రగా మారడం, చనుమొనలపై దద్దుర్లు, పుండ్లు, చనుమొనల గుండా స్రావాలు రావడం, సొట్ట పడడం, చనుమొనలు లోపలికి ఉండడం, చేయవలసిన వైద్యపరీక్షలు - ఏమనగా ఫైన్ నీడిల్ యాస్పిరేషన్ టెస్ట్ లేదా బయాప్సి, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు ముందు మెమో గ్రఫీ పరీక్ష చేస్తారు. దీనివలన క్యాన్సరు ఏ దశలో ఉన్నది తెలియును, ఇతర పరీక్షలు క్యాన్సరు మిగిలిన శరీరానికి వ్యాపించిందా లేదా అని చూడడానికి గుండె ఎక్సరే ఊపిరితిత్తుల ఎక్సే, కడుపు స్కానింగ్, ఎముక స్కానింగు, పెట్ స్కానింగు మరియు కొన్ని క్యాన్సర్ మార్కర్ రక్తపరీక్షలు కూడా వైద్యులు సూచిస్తారు.

క్యాన్సర్ దశను బట్టి చికిత్స నిర్ణయిస్తారు. అవి ఏవనగా - శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, హార్మోన్ థెరపీ, ఇలా రోగి పరిస్థితిని బట్టి డాక్టరు నిర్ణయం తీసుకుంటారు. నివారణ ఏమనగా - రొమ్ము క్యాన్సర్ రాకుండా ముందే జాగ్రత్త పడాలి. ఇందుకోసం యాంటీఆక్సిడెంట్స్ ఉన్న పుష్కల ఆహారము పుట్టగొడుగులు, దానిమ్మ, బీన్స్, నల్ల ద్రాక్ష, గుడ్లు, చేప మహిళలు అధికంగా తినాలి. రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ దీని ప్రయోజనాలు గురించి వైద్య సలహా పొందాలి. మహిళలు క్రమం తప్పకుండా స్వీయ తనికి చేసుకోవాలి. మద్యం సేవించడం ఆపాలి. శరీరమున చురుగ్గా ఉంచే యోగా ధ్యానం వంటివి చేయాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి వార్షికంగా లేదా ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, స్వయం ఆరోగ్య తనిఖీలు వలన అవగాహన మెరుగై శారీరక మానసిక ఆరోగ్యం మంచిగా పొందగలరు. ప్రారంభదశలో క్యాన్సర్ని గుర్తించి నిపుణులైన వైద్యులను సంప్రదించి సరైన చికిత్సను తీసుకోవడము, కౌన్సిలింగ్ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తగినంత శారీరక వ్యాయామాలు మరియు ధ్యానము, క్యాన్సర్ ను అధిగమించే చర్యలు.

క్యాన్సర్ రోగులు నిరాశ నిస్పృహకు లోనవుతారు. కనుక స్నేహితులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, క్లిష్టమైన దశను అధిగమించడానికి ప్రోత్సాహాన్ని అందించాలి. మరియు నైతిక సామాజిక మద్దతు కీలకం. పై విధంగా డాక్టర్ సురేష్ గారు క్యాన్సర్ పై అవగాహన కలిగించారు

# మన సంపదలు

## ఎంపిక



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

రమణ మహర్షిని శిష్యులు చాలాసార్లు అడిగారు, మనుషులకు నిర్ణయించుకోవడానికి ఎంపిక ఉందా అని. నిజానికి, మనుష్యులకు ఎంపిక లేదు అని అతను సమాధానం ఇచ్చెను. అతను వేర్వేరు సమయాల్లో ఒకే సమాధానాన్ని ఇచ్చారు. ఈ విషయంలో ఆలోచించడం విలువైనదే. వాస్తవికత, సమయంతో ప్రమేయము లేకుండా ఉంది మరియు ఆత్మ స్థాయిలో, కొనసాగే కాల భావన అనేది లేదు. సమయం అనేది మనస్సు మరియు భూసంబంధమైన జీవితంలో సృష్టించబడిన భావం. నిజానికి ఒక పుట్టుకకు ముందు ఆత్మ, సమయ సంగ్రహణ కలిగి ఉంటుంది మరియు వ్యక్తి మొత్తం జీవిత సమయాన్ని ఒకే ఒక్క విషయానుభూతిగా చూడగలడు. జీవులు పుట్టుకకు ముందు వారు మొత్తం జీవితాన్ని ఒకే అంశంగా గ్రహిస్తారు. వ్యక్తి జీవితానికి సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రసవానికి ముందు, మార్గదర్శకులు లేదా గురువుల సహాయంతో సాధారణంగా నిర్ణయించుకున్నట్లు ఆధ్యాత్మిక చర్చలలో అగుపడుతుంది.

ఒక వ్యక్తి జీవించే ప్రాపంచిక జీవితం ఉద్దేశము కేవలం పుట్టుకకు ముందు నిర్దేశించబడిన వాటిని తిరిగి అనుభవించడానికై మాత్రమే. జన్మ ప్రయోజనం పుట్టక ముందు ఏదైతే ఊహించబడిందో అది ఒక దట్టమైన ప్రాపంచిక జీవితంలో అనుభవించడమే. అందుకే రమణ మహర్షి ఇలా అంటారు. ఈ జీవితంలో ఎంపిక లేదు మరియు ప్రతి విషయం ఇప్పటికే రూపొందించబడింది మరియు మనం దానిని జీవించాలి. ఇది నిర్ణయించబడింది ఈ 3 డైమెన్షనల్ ప్రపంచం కంటే అధిక పరిమాణం నుండి. ఎవరిని పెళ్లి చేసుకోవాలి, పిల్లల్ని కనాలి వంటి అన్ని నిర్ణయాలు, ఏ వృత్తిని కొనసాగించాలి మొదలైనవి, మరియు ప్రతిదీ ముందుగానే నిర్ణయించబడింది. మాయ యొక్క తెర, మనం మనుషులం ఈ ప్రాంచములో విషయాలని ఈ ప్రపంచములోనే నిర్ణయించుకుంటున్నాము అనే అభిప్రాయాన్ని సృష్టిస్తుంది, ఇంకా కారణం మరియు ప్రభావం పని చేస్తుంది అనే భావనని ఇస్తుంది. నిర్ణయం తీసుకోవడం అనేది కేవలం భ్రమ. ఇది తెలుసుకోవడంవలన సాధకులకు ప్రాపంచిక విషయాలలో మెరుగైన అనుభవంకలిగించడానికి సహాయపడుతుంది. నిర్ణయం తీసుకోవడంలో ఎక్కువగా నిమగ్నమై ఉండాల్సిన అవసరం ఉండదు మరియు పురోగతి లేకపోవడం వలన కలిగే నిరుత్సాహం యొక్క, మరియు కోరికల యొక్క భావోద్వేగాలతో సమతుల్యాన్ని కోల్పోయే అవకాశము ఉండదు. ఈ జ్ఞానము సంపూర్ణ శరణాగతికి దోహదపడుతుంది. శరణాగతి అనేది కేవలం గురువు లేదా పరమాత్మకే కాదు, మనల్ని ఆదరిస్తున్న ప్రకృతికి కూడా. ప్రాపంచిక జీవులుగా మనం నిర్ణయాధికారులం కాదని మనకు తెలుసి నప్పుడు, మన వ్యక్తిత్వం సహజ సంఘటనలకు లొంగిపోతుంది, మరియు మనకు మనము లోతైన అనుభవాన్ని సృష్టించుకోగలము. మాయ యొక్క ప్రభావం, బంధాలు మరియు సమాజంలోని సంక్లిష్టతలు, మమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా, పరిణామ పురోగతిని అడ్డుకోకుండా ఉంటాయి.

ఈ జ్ఞానం చాలా మందికి లేక, ప్రణాళిక, కోరిక మరియు కర్తవ్యం వంటి చర్యలలో చిక్కుకుపోతున్నారు. దీనికి చాలా అభ్యాసం అవసరం, మనం చేసే ఎంపికల నుండి మనల్ని మనం భిన్నదృష్టితో మరియు వైరాగ్యముతో వ్యవహరించగలగాలి. ప్రణాళికతో బంధం మన వ్యక్తిత్వంలో చాలా లోతుగా పాతుకుపోయింది మరియు మన కర్తృత్వ భావాన్ని కోల్పోయి ఉండడానికి పూర్తిగా క్రమశిక్షణతో ఉండాలి. అకర్తృత్వభావనతో ఉండే అటువంటి జీవన ప్రయాణం జీవికి లోతైన అనుభవము మరియు సున్నితమైన నౌకాయాన అనుభవం సృష్టిస్తుంది.

# ఐక్యవేదిక కాలమ్

## "సోల్ న్యూస్" క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీ ప్రతాపరాజు 27-01-2024 న మల్కాజిగిరి, హైదరాబాదులో ఐక్యవేదిక సభ్యులతో సమావేశమయి "సోల్ న్యూస్" క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించారు.



## మీ మాట!

### ఒక సంతృప్తికర అనుభవం

ఈ మాసపత్రికను చదవడం ఒక సంతృప్తికరమైన అనుభవం. ఎడిటోరియల్ బృందానికి మరోసారి నా అభినందనలు.

*- ఎస్.ఆర్.వి పట్నాయక్, బ్యాంకర్స్ గ్రూప్*

### మీ అంకితభావానికి అభినందనలు

మాసపత్రికను పంచుకున్నందుకు ధన్యవాదాలు. సమాజానికి మీరు చూపిస్తున్న అంకితభావాన్ని నేను నిజంగా అభినందిస్తున్నాను. హృదయపూర్వక శుభాకాంక్షలు.

*- యు.జె.ఎం.రావు*

### మహత్తర సేవ!

మన కులం గురించి ప్రతి నెలా మాసపత్రిక రూపంలో ప్రచురిస్తున్న శిష్టకరణం లేఖ బృందం అంకితభావానికి అభినందనలు, ధన్యవాదాలు. ఇప్పుడు అది 25 పేజీలకు పైగా ప్రచురించబడుతుంది. నిజంగా మీరు మన సమాజం కోసం చేస్తున్న మహత్తర సేవ!

*- శ్రీను, ఎ.ఐ.ఎస్.కే.వి గ్రూప్*

### హృదయపూర్వక అభినందన మందారమాల

సంపాదకీయ బృందానకు నా హృదయపూర్వక అభినందన మందారమాల. శ్రీ జే.చంద్రబాబు, వందన, రవి, శిల్ప, నరసింహారావు, శ్రీధర్, ఆర్తి పట్నాయక్, నరహరి నాథ్ గార్లకు ధన్యవాదాలు.

సదాశివుని లక్ష్మణరావు గారికి ప్రత్యేక ధన్యవాదములు.

*- సింగుమహంతి మురళీ భగవాన్*

*పాఠకులు "మీ మాట!" శీర్షికకు తమ లేఖలను ఇమెయిల్ lekha@skiv.online లేదా వాట్సప్ 8712715448 లేదా 8074800939 కు పంపవచ్చు:*




గత లేఖ సంచికలోని పై టీజర్ గుర్తుందా?

మన వార్తా లేఖ "శిష్టకరణం లేఖ" సాధించిన ఘన ప్రజాదరణ తరువాత, శిష్టకరణం ఐక్యవేదిక లాయము నుండి వెలువడబోతున్న తదుపరి పెద్ద విడుదల "లేఖ ఏన్యువల్ అవార్డ్స్". మన కులానికి చెందిన అర్హులైన వ్యక్తులను ఘనంగా, రంగురంగుల అవార్డుల ప్రదానోత్సవంలో సన్మానించే కార్యక్రమం ఇది.

మా దృష్టిలో "లేఖ అవార్డు" అనేది ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదిగా ఉండాలి, అది నిజంగా విజేతను అర్హులుగా ఇతరులనుంచి వేరు చేసేదిగా ఉండాలి, మరియు అది సాధించడం సులభం కాదు అనేదిగా ఉండాలి. అందుకని, ఆ విధంగా విజేతలను గుర్తించేందుకు ఒక సమగ్ర ప్రక్రియను చేపడుతున్నాం.

మొదటిగా, ఎవరైనా శిష్టకరణాన్ని ఒక నిర్దిష్ట కేటగిరీలో నామినేట్ చేసే నామినేషన్ దశ ఉంటుంది. ఇది ప్రధానంగా ఒక ఆన్లైన్ ఫారం ద్వారా జరుగుతుంది. తర్వాత ప్రతి కేటగిరీకి 3-4 మంది జడ్జీలతో కూడిన జ్యూరీని నియమించి, వారి చేత నామినేషన్లను పరిశీలింప చేయిస్తాము. జ్యూరీలోని సభ్యులు మన సమాజ వ్యవహారాలపై ఎంతో పరిజ్ఞానం ఉండి, తటస్థ వ్యక్తులుగా గుర్తింపు పొందిన శిష్టకరణాలను ఎన్నుకొంటాము. మరో వక్క మా ఆర్గనైజింగ్ టీం, నామినీల క్రెడెన్షియల్స్ మరియు కార్యకలాపాల ఇతిహాసాన్ని క్రోడీకరించి, ఆ సమాచారాన్ని జ్యూరీకి అందిస్తుంది. అప్పుడు ప్రతి నామినీకి 3 స్పష్టమైన పారామీటర్ల ఆధారంగా రేటింగ్ ఇవ్వమని జడ్జీలను అడగడం జరుగుతుంది. చివరగా, వ్యక్తిగత జడ్జీల నుండి రేటింగ్స్ క్రోడీకరించబడి, తుది అవార్డు విజేతను మరియు కొంతమంది రన్నర్-అప్ లను గుర్తించడం జరుగుతుంది.

కాబట్టి, పాఠకులారా, ఇదంతా త్వరలో రాబోతోంది! మరిన్ని వివరాల కోసం వేచి చూడండి...

## లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

## అంతర్జాలంలో ఐక్యవేదిక

| | |
|---|---|
| https://skiv.online<br>https://sistakaranam.org | కో-ఆర్డినేటర్:<br>భరత్ వికాస్ ((71717 82976 |
| https://skiv.online/VivahaVedika | కో-ఆర్డినేటర్:<br>నరేష్ డి (96405 67625) |
| https://www.facebook.com/sistakaranam.community | కో-ఆర్డినేటర్:<br>యజ్ఞ వివేక్ (63018 56878) |